నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శుక్రవారం అక్టోబర్18, 2024

ఏకలవ్య పాఠశాలకు నిధులు మంజూరు చేయాలి

ఏజెన్సీ అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

నవతెలంగాణ-వెంకటాపురం



మండల కేంద్రంలో ఏకలవ్య పాఠశాలకు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేయాలని స్థానికులు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మా ట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మం జూరు చేయాలని కో రారు. ఈ ప్రాంతంలో అభి వృద్ధికి ప్రభుత్వాలు కృషి చే యాలన్నారు. ఈ విషయంపై రాష్ట్ర, కేంద్ర మంత్రులు సహకారాన్ని అందించాలని లేఖ ద్వారా కొరనున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటు చేస్తే వాజేడు, వెంకటాపురంతో పాటు పక్కజిల్లా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉందన్నారు. వాజేడు మండలం కృష్ణాపురం సమీపంలో మోడీకుంట ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సర్వే జరిగిందన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తయితే వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో భూమి సాగులోకి తెచ్చేందుకు వేలాది మంది రైతుల జీవితాలలో వెలుగులు నిండుతాయని తెలిపారు. చర్ల మండలంలో ఉన్న బొగ్గు నిల్వలను తవ్వి వెలికి తీయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, దాని వల్ల మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం ప్రాంతం లాగా ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన అధ్యక్షుడిగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన బాదం ప్రవీణ్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పల్లెపాటి సమ్మిరెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా బాదం ప్రవీణ్, జనరల్ సెక్రటరీగా గురిజాల సహోదర్‌రెడ్డి, జిల్లా కోశాధికారిగా ఎలగందుల మోహన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొమురవెల్లి హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులుగా కాసిడి సుదర్శన్‌రెడ్డి, అక్కల రగోత్తం, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా డ్యాగల భద్రయ్య, వీఎన్‌రెడ్డి, జిల్లా ఈసీ మెంబెర్స్‌గా లక్ష్మీనారాయణ, వేలెంధర్‌తో పాటు శాశ్వత ఆహ్వానితులుగా అనిల్‌కుమార్, శ్రవణ్‌కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బానోతు రవిచందర్

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ములుగు మండలం జీవింతరావుపల్లి గ్రామానికి చెందిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసిన బానోతు రవిచందర్ ఎన్నికయ్యారు. గురువారం రవిచందర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దనసరి సూర్యకు, ములుగు జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు అహర్నిశలు కష్టపడుతూ అందరి కార్యకర్తను కలుపుకొని పోయి పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని తెలిపారు. రవిచందర్ నియామకం పట్ల యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వర్షం వ్యక్తం చేశారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు 'దాక్షాయని'

నవతెలంగాణ-చెన్నారావుపేట



వరంగల్ రెడ్డిపాలెంలోని ఇన్‌ఫ్రాంట్ జీసస్ పాఠశాలలో బుధవారం జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో మండలంలోని ఉప్పరపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని చిలపాక దాక్షాయని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 19, 20తేదీల్లో వరంగల్ రెడ్డిపాలెం ఇన్ ఫ్రాంట్ జీసస్ పాఠశాలలోనే జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జయ మాట్లాడుతూ రాష్ట్రసాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని, పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను, విద్యార్థిని దాక్షాయనిని హెచ్‌ఎం జయ ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, సీహెచ్ మాధవి, మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, రామకష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

పత్తి రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

నిరవధిక వర్షాలతో దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల పండిన పత్తిపంట దెబ్బతిన్నదని ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులచే ఇప్పటి వరకు ఎలాంటి నివేదికలను కోరలేదన్నారు. ఎకరానికి పది క్వింటాళ్ల పైబడి పత్తి దిగుబడి రావాల్సి ఉండగా వర్షాల వల్ల రెండు, మూడు క్వింటాళ్లకు మించి రాలేదని అన్నారు. పంటపై పెట్టిన పెట్టుబడిలో 50శాతం కూడా రైతు చేతికి వచ్చే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల 33శాతానికి మించి నష్టం వాటిల్లినట్లయితే రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు జాతీయ విపత్తు సంస్థ తగు మార్గదర్శకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జారీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో 43లక్షల76వేల ఎకరాల్లో పత్తిపంట సాగు అయినట్టు క్రాప్ బుకింగ్, పోర్టల్‌లో వ్యవసాయ శాఖ పేర్కొందని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ధాన్యానికే కాకుండా పత్తికి కూడా క్వింటాకు రూ.475 బోనస్ ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పిందని అన్నారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఎకరాకు ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసిందని, ఈ మేరకు రూ.1,663 కోట్ల బోనస్‌ను ప్రభుత్వం పత్తి రైతుకు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతులను పెద్దసంఖ్యలో సమీకరించి పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని పెద్ది హెచ్చరించారు.



ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

8ఇసుక కేసులు, 2 బైండోవర్ కేసులు నమోదు

ట్రాక్టర్ల దారిని జేసీబీతో తొలగించిన ఎస్సై, తహసీల్దార్

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండల పరిధిలోని ఆకెరు వాగు నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఉక్కుపాదం మోపుతున్నామని తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎస్సై చందర్ అన్నారు. గురువారం వాగు నుంచి ఇసుక లోడ్‌తో వెళ్లే ట్రాక్టర్ల రోడ్డును జేసీబీ సాయంతో గుంత తీసి ట్రాక్టర్లు నడవకుండా చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మీడియాతో మాట్లాడుతూ తను చార్జ్ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు 8ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి, ఇద్దరు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఇక నుండి ఆకేరు వాగులో అక్రమంగా ఇసుక తోడాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక నుండి ప్రజలు అక్రమ ఇసుక రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ఆసీఫ్, రాజిరెడ్డి, పోలీస్ సిబ్బంది ఏలీయా పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం

1.50 మెట్రిక్ టన్నుల లక్ష్యం
ఈసారి సన్నాలకు రూ.500బోనస్ చెల్లింపు
అక్టోబర్ మాసాంతానికి వేగవంతం
'నవతెలంగాణ'తో డీఎం మహేందర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఈ ఏడాది హన్మకొండ జిల్లాలో 1లక్షా50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ మహేందర్ తెలిపారు. గురువారం 'నవతెలంగాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి గురువారం ఎల్కతుర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయంతో వానాకాలం 2024-25ధాన్యం కొనుగోలుకు అన్ని కేంద్రాల్లో ఏర్పాట్లు చేయడంతో పాటు కొనుగోలు కేంద్రాల్లో విధులను నిర్వహించే సిబ్బందికి శిక్షణనిచ్చినట్లు చెప్పారు. ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్నాలకు క్వింటాల్‌కు రూ.500బోనస్‌గా చెల్లించనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ ప్రతినిధి : హన్మకొండ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు ?

జిల్లా మేనేజర్ మహేందర్ : జిల్లాలో 1లక్షా50వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించాం. సన్నాలు, దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నాం.

న.ప్ర : ఈ సారి కొనుగోళ్లకు ఏర్పాట్లు ఏ విధంగా చేశారు ?

డీఎం మహేందర్ : జిల్లాలో గత వానాకాలం సీజన్‌లో 133 కొనుగోలు కేంద్రాల్లో 17వేల251మంది రైతుల నుండి 79 వేల 161 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి రూ.174.06 కోట్లను చెల్లించాం. ఈసారి 149కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేశాం. ఇందులో 48ఐకెపి కొనుగోలు కేంద్రాలున్నాయి. ప్రతి కొనుగోలు కేంద్రంలో రెండు కౌంటర్లు ఒకటి సన్నాలకు, రెండోది దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి కౌంటర్‌కు ముగ్గురు సిబ్బందిని నియమించాం. ప్రతి కొనుగోలు కేంద్రానికి వీఓఏను ఇన్‌ఛార్జిగా, సూపర్‌వైజర్‌గా క్లస్టర్ సిసిని నియమించడం జరిగింది. మండల స్థాయిలో ఐకెపి కేంద్రాలకు సంబంధించి నోడల్ అధికారిగా ఎపిఎంలు బాధ్యతలు నిర్వహించనున్నారు.

న.ప్ర : ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఈసారి కొత్త ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిసింది. రైతులకు వివరించండి.

డీఎం మహేందర్ : ధాన్యం కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలను నిర్దేశించింది. ఇందులో భాగంగా ప్రతి రైతు తీసుకువచ్చే ధాన్యంలో 17శాతానికి మించి తేమ వుండకూడదు. ఇతర పదార్థాలు, మట్టి పెళ్లలు, రాళ్లు 1శాతానికి మించరాదు. చెత్త, తాలు 1శాతానికి మించరాదు. చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం 4శాతానికి మించరాదు. పూర్తిగా తయారుకాని ముడుచుకుపోయిన ధాన్యం 3శాతానికి మించవుండరాదు. తక్కువ రకముల ధాన్యం 7శాతానికి మించి వుండరాదని నియమ, నిబంధనలున్నాయి. వీటిని రైతులు పాటించాలి.



న.ప్ర: రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించింది కదా.. బోనస్ చెల్లిస్తారా ?

డీఎం మహేందర్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను చెల్లించడం జరుగుతుంది.

న.ప్రతినిధి : ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులకు ఏమి సందేశం ఇస్తారు ?

డీఎం మహేందర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, సెల్ నెంబర్ తీసుకురావాల్సి వుంటుంది. రైతులు పండించిన పంటను కల్లాల వద్దనే ఆరబెట్టుకోవాలి. ఆరబెట్టిన తేమ వచ్చినాక వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారి నుండి టోకెన్ తీసుకుంటేనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది. తాలు లేకుండా వచ్చిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయబడును. ధాన్యం రక్షణకై సరిపోను టార్పలిన్లు వెంట తెచ్చుకోవాలి. మహిళల పట్ల, కమిటీ సభ్యుల పట్ల ఎవరైనా అనుచితంగా దురుసుగా ప్రవర్తించిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

న.ప్రతినిధి : జిల్లాలో తొలిదశలో ఏయే మండలాల్లో ధాన్యం కోత పూర్తయి, కొనుగోళ్లు ప్రారంభమవుతాయి ?

డీఎం మహేందర్ : హన్మకొండ జిల్లాలో ఎల్కతుర్తి, కమలాపూర్, భీమదేవరపల్లి, ధర్మసాగర్ మండలాల్లో తొలిదశలో అంటే అక్టోబర్ మాసాంతంలోపే ధాన్యం కోతలు ముమ్మరమై ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరుతుంది.

న.ప్రతినిధి : ఏఏ శాఖలు ధాన్యం కొనుగోలులో భాగస్వాములవుతున్నాయి ?

డీఎం మహేందర్ : వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, మార్కెటింగ్, డిఆర్‌డిఎ, రవాణ శాఖ తదితర శాఖలు ధాన్యం కొనుగోలులో క్రియాశీలక పాత్ర పోషించనున్నాయి. ఈ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లను పూర్తి స్థాయిలో చేసే ప్రయత్నం చేయడానికి కృషి చేస్తున్నాం.

న.ప్ర : ధాన్యం కొనుగోళ్లలో ఏయే ప్రభుత్వ శాఖ ఏమేమి పనులు చేయనున్నాయి ?

డీఎం మహేందర్ : ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వ్యవసాయ శాఖకు చెందిన వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారులు కొనుగోలు కేంద్రాల్లో వుండి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి టోకెన్ ఇస్తేనే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది. ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే పరికరాలను మార్కెటింగ్ శాఖ కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేయనుంది. తేమ శాతం నిర్ధారించే పరికరాలు, తూకం వేసే వేయింగ్ మిషన్లు, ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు మార్కెటింగ్ శాఖ అధికారులు పంపిణీ చేయాల్సి వుంది. మా సివిల్ సప్లయిస్ శాఖకు సంబంధించి గన్నీస్ సంచులు, లారీలు, రైతులకు చెల్లింపులను చేయాల్సి వుంటుంది. సివిల్ సప్లయిస్ అధికారి కార్యాలయం అధికారులు ఆయా కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లులను కేటాయించనుంది. మిల్లర్లు హమాలీలను ఏర్పాటు చేసుకుంటారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ధాన్యం లోడింగ్ సంబంధించిన హమాలీలను ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుంది.

న.ప్ర : ధాన్యం రవాణాకు సంబంధించి టెండర్లు పూర్తయ్యాయా ?

డీఎం మహేందర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని మిల్లులకు చేర్చడానికి ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగింది. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి రవాణకు సంబంధించి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం.

కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు మూకుమ్మడిగా పోరాటాలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ దావూద్ అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. ఏజెన్సీలోని గిరిజన చట్టాలని ఉల్లంఘిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అటవీ పరిరక్షణ చట్టం 2022 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి ఆదానికి నాలుగున్నర లక్షల ఎకరాలు చత్తీస్‌గడ్‌లో అటవీ భూమిని కట్టబెట్టడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో రామగుండంలో రాడార్ యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడడం కోసం మెతక వైఖరి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఢిల్లీలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతుంటే సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర హక్కుల కొరకు నిధుల కొరకు పోరాటం చేయకుండా దాట వేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా 6గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామనిహెచ్చరించారు. ములుగు జిల్లాలో పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని, తునికాకు బోనస్ ఇంకా గిరిజనులకు అందడం లేదన్నారు. పెండింగ్లో ఉన్న బోనస్‌ను తునికాకు కూలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాజేడులోని మోడికుంట ప్రాజెక్టుకు నిధులు కేటాయించిన ఇంతవరకు పనులు ప్రారంభించలేదని, వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతిరావు, పొదిళ్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, ఎండీ గఫూర్‌పాషా, దుగ్గి చిరంజీవి, నర్రా శివప్రసాద్, కడారి నాగరాజు, అల్వాల ఐలయ్య, గుండు రామస్వామి, చిటపట రమేష్, వసంత నాగయ్య, వీరబాబు, బచ్చల సౌజన్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.





తాగునీటి బావి శుభ్రం

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-చెన్నారావుపేట

తాగు నీటి బావిలో పేరుకుపోయిన చెత్తా, చెదారంను గ్రామ పంచాయితీ సిబ్బంది తొలగించారు. మండల కేంద్రంలోని పాత పోచమ్మ గుడి ఆవరణలో ఉన్న తాగునీటి బావిలో చెత్తా, చెదారం పేరు కుపోయి, కలుషితమైన నీటిని సరఫరా చేస్తుండడంతో గురువారం 'నవతెలంగాణ దిన పత్రికలో బుధవారం గంగా కాదు.. గరళం అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. దీంతో వెంటనే స్పందించిన పంచా యతీ కార్యదర్శి రంజిత్ గ్రామ పంచాయితీ సిబ్బందితో చెత్తను తొల గించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలి

ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-నర్సంపేట

మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఐద్వా పట్టణ మహాసభ బిట్ర స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరిట అనేక వాగ్దానాలు చేసి అమలులో విఫలమయ్యాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావజాలంతో మహిళా హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా తమవంతు పాత్ర పోషించనప్పుడే సాధికారత సాధ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై హింస తీవ్రంగా పెరుగుతున్నదని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు రక్షణ చట్టాలను తీసుకువచ్చి అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళలందరినీ ఐక్యం చేసి హక్కుల కోసం ఐద్వా నిరంతర పోరాటాలను చేపడుతుందని తెలిపారు. మహిళా చట్టాలను అమలు, హక్కుల కోసం చేపట్టబోయే పోరాటాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ మహాసభలో ఐద్వా జిల్లా అధ్యక్షులు గుజ్జుల ఉమ, నాయకురాలు ఎండీ ఫరిదా, ఉదయగిరి నాగమణి, తాళ్లపెల్లి ప్రవళిక, లక్ష్మి, పాశం శ్రీలత, జట్టి విజయలక్ష్మి, శీలం యాకలక్ష్మి, ఇప్ప సమత, సరిత, మౌళిక తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారని అన్నారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యేలా పాఠశాల కరికులంలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి.డిపిఆర్‌ఓ రఫిక్, కలెక్టరేట్ కార్యాలయ సూపరింటెండెంట్లు మహేశ్ బాబు, శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హెచ్చరిక ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా, నా క్లయింటు అగు అంబి సాంబరాజు, S/o. కీ.శే.ఎల్లయ్య, నివాసం : ఇ.నెం. 11-19-19, కాశిబుగ్గ, వరంగల్ గారి హెచ్చరిక ఏమనగా, మా తండ్రిగారైన కీ.శే.అంబి ఎల్లయ్య గారు తన జీవితకాలంలో సంపాదించిన స్థిరాస్తి వరంగల్ జిల్లా మరియు వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మరియు మండలం పరిధిలోని కాశిబుగ్గ గుడి ముందు గల ఇల్లు ఇంటి నెం. 11-22-2 లో అందాద 300 చు॥గజముల విస్తీర్ణంలో ఇల్లు మరియు ఖాళీ స్థలం గలరు. ఇట్టి ఇల్లు మరియు ఖాళీ స్థలం గురించి నా క్లయింట్ మరియు నా క్లయింట్ యొక్క అన్నగారైన శ్రీ అంబి సాంబశివరావు గారు దివి. 12-7-1992 రోజున పెద్దల సమక్షంలో ఇట్టి ఆస్తిని పంచుకొనుటకు నిర్ణయించుకొని పెద్దమనుషుల తీర్మానం అంగీకరించి ఆస్తి స్థలమును రెండు సమభాగములుగా చేసుకొనగా నా క్లయింట్‌కు 150 చు॥గజముల ఖాళీ స్థలము వాటాగా వచ్చినది.

షెడ్యూల్

వరంగల్ జిల్లా మరియు వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మరియు మండలం పరిధిలోని కాశిబుగ్గ గుడి ముందు గల ఇల్లు ఇంటి నెం. 11-22-2 ఇల్లు మరియు ఖాళీ స్థలం (భాగం) విస్తీర్ణం 150 చు॥గజములు ఖాళీ స్థలం యొక్క హద్దులు :
తూర్పు:కీ.శే.కూరపాటి వీరయ్య గారి ఇల్లు,
పడమర:మా అన్నగారైన శ్రీ అంబి సాంబశివ రావు గారికి వచ్చిన వాటా ఇల్లు ఇ.నెం.11-22-2.
ఉత్తరం : మున్సిపాలిటి రోడ్డు
దక్షిణం : మున్సిపాలిటి గల్లి

కావున ఇట్టి పై షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని ఎవరు కొనకూడదని, కొన్నను చెల్లనేరదని మరియు ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని సమస్త జనులకు హెచ్చరిస్తు తెలియపరుస్తున్నాను. కావున సమస్త అమలు ఎవరైనా పైన తెలిపిన ఆస్తిని కొనుగోలు చేయకూడదని, ఒకవేళ కొనుగోలు చేసినచో నష్టపోవుదురని హెచ్చరిస్తున్నాము.

బుద్దె సూర్యప్రకాష్
అడ్వొకేట్
ఇ.నెం.50-2-114,
ఆరెపల్లి, వరంగల్
హనుమకొండ
తేది.17.10.2024

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONN ECTION WITH THE DISPUTANT
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: NALGONDA.
Arbitration claim petition No. MNL/NLG/351/2024

Between:
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
Represented by its Foreman cum Managing Director Smt. A. Sulochana
....DISPUTANT
AND
1. Smt. Panja Shiva Ranjani, W/o. Narsing Rao,age:45 years, Occ: House Wife, H.No,1-7-121, A & B,G1, South Kamala Nagar, ECIL, Secunderabad. Cell No.9381981087, 9032519170.
2. Sri. Panja Narsing Rao, S/o. Rama Swamy, age 53 years, Occ: Technician - G, CCCM /Hyderabad., H.No, 1-7-121, A & B,G1, South Kamala Nagar, ECIL, Secunderabad. Cell No. 9381981087, Cell No. 9032519170.
3. Sri. Muthyala Srinivas, S/o. Muthyala Suraiah, age: 35 years, Occ: Doctor, H.No,2-10-916/2,Bank Colony , Hanumakonda, Warangal.Cell No. 8106072480.
....OPPONENTS

Whereas the above named disputant filed the dispute against all the opponents for nonpayment of subscription U/S 32 of Chit Fund Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar of Chit / Arbitrator Nalgonda in person or by pleader duly on 30-10-2024 at 11:00 AM, at District Registrar Office, Municipal Complex, Nalgonda as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// By order of the
Dy.Registrar of Chits//
//Arbitrator,Nalgonda Town & Dist//

19న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరు ద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో నియామకాలు చేపట్టేందుకు ఈనెల 19న ములుగు రోడ్డు వద్ద నున్న ఐటీఐ ప్రాంగణంలోని ఉపాధి కల్పన కార్యాల యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు హన్మకొండ జిల్లా ఉపాధికల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. క్రెడిట్ ఆక్సెస్ గ్రామీన్ లిమిటెడ్ కంపెనీలో తెలంగాణ వ్యాప్తంగా పనిచేసేందుకు ట్రైనీ కేంద్రమేనేజర్ పోస్టుల ఎంపికకొరకు ఇంటర్వ్యూలు జరుగు తాయని తెలిపారు. ఇంటర్, పీయూసీ, ఐటీఐ, డిగ్రీ ఉత్తీర్ణులైన పురుషులు 18 నుంచి 28, మహిళలు 18 నుంచి 35 వయస్సు ఉన్న వారు అర్హులని తెలిపారు. అర్హత ఆసక్తిఉన్న నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా, విద్యార్హత సర్టిఫికట్స్ జిరాక్స్ కాపీలతో ఉదయం11గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు సిహెచ్ సతీష్ కుమార్, మొబైల్ నెంబర్ 7893394393లో సంప్రదించాలన్నారు.

బాణాసంచా విక్రయ కేంద్రాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతి కోసం ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్‌ఓసి తో పాటు, ప్రైవేట్ స్థలాల్లో స్థల యజమాని అనుమతి పత్రం, ప్రభుత్వ స్థలాల్లో సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, పక్కా నిర్మాణాల్లో అయితే అనుమతితోపాటు భవనం బ్లూప్రింట్‌తో పాటు ఎస్‌బీఐ అదాలత్ శాఖలో రూ.800లు ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్‌చాలన్‌తో ఈనెల 23లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు భర్తీ చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ ఉద్యమకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే అమలు చేయాలని ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కో-ఆర్డినేటర్ వైద్యుల రజిత గురువారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి మార్నేని పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



మండలం పెరుమాండ్లగూడెంకు చెందిన నందనం పీఏసీఎస్ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు కోడలు శ్వేత అనారోగ్యంతో మృతి చెం దగా వారి పార్థివదేహానికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావుమధుమతి దంపతులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్యతోపాటు సంపత్, గబ్బెట రామకుమార్, వివిధ ప్రజాసంఘాల నాయకులు వెంకటస్వామి, కొంకటి శంకర్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ నుండి మండల కేంద్రం మీదుగా పత్తిపాకకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ మండల సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి గురువారం కోరారు. బస్సు సౌకర్యం లేక కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామంలోని వివేకానంద పాఠశాల ముందు ఉన్న విద్యుత్ స్తంభాన్ని గుర్తుతెలియని ప్రైవేటు వాహనం దసరా రోజున ఢీ కొట్టింది. ఈ ఘటనలో విద్యుత్ స్తంభం కింది భాగంలో విరిగి వంగిపోయింది. ప్రస్తుతం విద్యుత్ స్తంభం ప్రమాద పరిస్థితుల్లో ఉంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు విరిగిపోయిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై ఎన్పీడీసీఎల్ ఏఈ రాజ్ కుమార్‌ను వివరణ కోరగా విద్యుత్ కాంట్రాక్టర్‌తో మాట్లాడామని, విరిగిన స్తంభాన్ని తొలగించి కొత్త పోల్ వేస్తామని తెలిపారు.

పూలే విదేశీ విద్యాజ్యోతి పథకం లబ్ధిదారుల సంఖ్యను పెంచాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం కింద విదేశాలకు పంపే బీసీ విద్యార్థుల లబ్ధిదారుల సంఖ్యను పెంచాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సీఎంకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ పథకం కింద ప్రతి సంవత్సరం 300 మంది విద్యార్థులను మాత్రమే విదేశాలకు వెళ్లడానికి ఎంపిక చేస్తున్నారు కానీ రాష్ట్రంలో 130 బీసీ కులాలు 54 శాతం బీసీ సామాజిక వర్గం ఉండటం వలన బీసీలు కేవలం 2 శాతానికి మాత్రమే పరిమితమయ్యారన్నారు. లబ్ధిదారుల సంఖ్యను 300 నుంచి 2 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అస్తవ్యస్తంగా కాంగ్రెస్‌పాలన అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. దానిని జీర్ణించుకోలేకే కిషన్‌రెడ్డి కాంగ్రెస్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రధానిమోడీ గ్రాఫ్ పడిపోతుందని రాష్ట్ర అధ్యక్ష పదవి కాపాడుకోవడానికి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

నాటుసారా రవాణ చేస్తున్న ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని కొప్పుల శివారులో గురువారం ఎక్సైజ్ పోలీసులు రూట్ వాచ్ చేస్తుండగా సూర్యానాయక్‌తండా నుండి కొప్పులకు గుడుంబా రవాణా చేస్తున్న బానోతు నరేష్, అజ్మీరా రాజులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జ్యోతి, కానిస్టేబుల్ అఖిల్, విజయకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

56వ డివిజన్‌లో వైద్య శిబిరం

నవతెలంగాణ-నయీంనగర్



గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్‌లో గురువారం డివిజన్ పరిధిలోని దేవరాజ్ కాలనీలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్ హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీవాసులు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజా ఆరోగ్యం దృష్ట్యా వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యాధికారి, ఏఎన్ఎంలు, ఆశవర్కర్స్‌లు కాలనీవాసులకు ప్రాథమిక వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ జనరల్ సెక్రెటరీ కందుకూరి పూర్ణచందర్, నాయకులు వల్లాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విలియంకేరీ విద్యార్థి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ సబ్‌జూనియర్ పోటీల్లో పాల్గొన్న హనుమకొండ విలియం కేరీ పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అభినాష్‌ను, వ్యాయామ ఉపాధ్యాయులు పోతుల ప్రవీణ్ కుమార్‌ను పాఠశాల ఇంఛార్జ్ కె.విద్యాకర్ విద్యార్థికి సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలియం కేరీ పాఠశాల పూర్తిగా ఉచిత విద్యతోపాటు నైతికవిలువలను నేర్పిస్తూ, విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించడానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం టిఎం.ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.దేవయ్య, శ్రీనివాస్, సునిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

- టీఎస్ యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లుగా ఉపాధ్యాయులు తమ పేరు నమోదు చేసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు కోరారు. గురువారం హనుమకొండ పట్టణంలోని వివిధ పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఫారాలు అందజేశారు. ఈ సందర్భంగా మర్కజి ఉన్నత పాఠశాలలో జరిగినసమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుంచి 2024 మధ్య మూడేళ్ల ఉన్నత తరగతుల బోధనా అనుభవం గల ఉపాధ్యాయులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని దానికోసం ఫారం 19 సమర్పించాలన్నారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ బలపరుస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి కే.మోజెస్, ప్రధానోపాధ్యాయులు రామారావు, స్టాఫ్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా పరిధిలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను అధికారుల బృందాలు వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్‌మున్సిపల్ కార్పొరేషన్, కుడా పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి రెవెన్యూ, మున్సిపల్, కుడా, టౌన్‌ప్లానింగ్, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియ, కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎక్కడైతే చెరువులు, కుంటలు ఉన్నచోట్లా రెవెన్యూ, సాగునీటిపారుదల శాఖల అధికారులు కూడా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలోభాగస్వాములై సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి న అంశాల్లో డీపీవో చర్యలు చేపట్టాలన్నారు. విస్తీర్ణం ప్రకారం చెరువులు, కుంట లకు సంబంధించిన భూములకు హద్దులను ఏర్పాటు చేయాలని సాగునీటిపారు దల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కుడా ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలో చేపట్టనున్న జంక్షన్, సుం దరీకరణ పనులకు సంబంధించిన వివిధ అంశాలను కుడా, ఆర్టీసీ అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కుడా పీవో అజిత్‌రెడ్డి, డీపీవో లక్ష్మీరమాకాంత్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ నోడల్ అధికారి శంకర్ కుమార్, జీడబ్ల్యుఎంసీఇంచార్జి సీపీవో రవీందర్ రాడెకర్, ఈఈ రాజయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వతంత్ర భారతంలో నేటికీ అభివృద్ధికి నోచుకోని దళితులు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఐనవోలు

77 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు నేటికీ అభివృద్ధికి నోచుకోలేదని కేవీపీఎస్ జిల్లాకార్యదర్శి మంద సంపత్ అన్నారు. కేవీపీఎస్ 26వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం ఐనవోలు కేంద్రంలో మండల కార్యదర్శి గబ్బెట రాంకుమార్ అధ్యక్షతన వార్షికోత్సవ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆవిర్భవించిన కేవీపీఎస్ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా దళితుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందని, దళితులను, వెనుకబడిన వర్గాల వారిని భూమికి దూరంగా, చదువుకోనివ్వకుండా, ఆభరణాలు ధరించకుండా, దేవాలయాల్లోకి ప్రవేశించకుండా, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తూ వచ్చిందన్నారు. ఒక మనిషిపట్ల సాటి మనిషి చూపిస్తున్న వివక్షతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడి, ఆ వివక్షత రూపాలను వెలికి తీయాలని ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్నాలు, రాస్తారోకోలు, సమావేశాలను, నిరాహార దీక్షలు చేసి చివరకు ప్రభుత్వంచే జస్టిస్ పున్నయ కమిషన్ వేయించిందన్నారు. జస్టిస్ పున్నయ్ కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని, వాటిని వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ పోరాడి సాధించిందన్నారు.

జీవోనెం.12 కులాంతర వివాహితులకు రూ. 2.50 లక్షల నగదు ప్రోత్సాహకాలు, జీవోనెం. 32 దళితులకు 2 ఎకరాల స్మశాన వాటిక స్థలం,ఎస్సీ , ఎస్టీ సబ్‌ప్లాన్‌నిధులు, జీవోనెం.342, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి జీవోలను కేవీపీఎస్ పోరాడి సాధించినవేనని స్పష్టంచేశారు. ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన మనువాద ఎజెండాను అమలు చేయడం కోసం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై అనేక విధాలుగా దాడులు చేస్తుంది. సనాతన ధర్మం ముసులో మళ్లీ దళితులను అంటరాని వారిగా ఊరికి దూరంగా విసిరివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. లౌకికవాద పార్టీ అని చెప్పుకునే తెలంగాణలోని కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్రప్రభుత్వం కూడా మతోన్మాద విధానాలను సమర్థిస్తూ, దళితులపై జరుగుతున్న దాడులను, వివక్షతలను చూసిచూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి, దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కొన్నిప్రతిపక్ష పార్టీలు దానికి వత్తాసు పలుకుతున్నాయని ధ్వజమెత్తారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ ప్రజా వ్యతిరేక, దళిత వ్యతిరేక విధానాలపై పోరాడుతూ, దళితుల హక్కుల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేవీపీఎస్ రాబోయేకాలంలో నిర్వహించే సమరశీల పోరాటాలకు ఐనవోలు మండల కేంద్రంలో దళితులు, మేధావులు అందరూ పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు పరిగెల ఏలియా, గాదె కుమారస్వామి, పరిగెల సదానందం, కొత్తూరు కుమార్, కొత్తూరు ఏసుబు, చంద్రయ్య, రాజేష్, కొత్తూరు రూబెన్, వేణు, నాగరాజ్, శ్రీను, సంపత్, మంద మల్లేశం, జోసెఫ్, చింత రవి, రఘు, పండు, రాజు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ముందు ఆర్టిజన్‌ల ధర్నా





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆర్టిజన్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ముందు భారీఎత్తున కార్మికులు ధర్నా నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్ నుండి భారీ ప్రదర్శనతో అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎన్‌పీడీసీఎల్ సీఎండి ఆఫీస్ నందు వందల మంది కార్మికులు చేరుకొని మూడుగంటల పాటు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ చైర్మన్ కే. ఈశ్వరరావు, కన్వీనర్ ఎం.ఏ.వజీర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్‌లు మాట్లాడుతూ ఆర్టిజన్‌గా కన్వర్షన్ ఇవ్వాలని అర్హతలను బట్టి జేఎల్ఎం, ఏఈ సబార్డినేట్‌గా పదోన్నతి కల్పించాలన్నారు. ఆర్టిజన్ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి జేఏసీ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సీఎండీ వరుణ్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కో-కన్వీనర్ జి.నాగరాజు, అరవింద్, కో-చైర్మన్ బి.శంకర్, ఫైనాన్స్ సెక్రటరీ ఎస్.సదానందం, జాయింట్ సెక్రటరీచంద్రారెడ్డి, వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ భవన్, కార్పోరేట్ కార్యాలయంలో గురువారం మహర్షివాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు బి.అశోక్‌కుమార్, టి.సదర్‌లాల్, వి. తిరుపతిరెడ్డి, మధుసుదన, సిజిఎంలు కె.తిరుమల్ రావు, కె.రాజుచౌహాన్, కె.కిషన్, రవీంద్రనాథ్, అశోక్, కెఎన్.గుట్ట, బికంసింగ్, జాయింట్ సెక్రటరీ కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



శాయంపేట : మండలంలోని శాయంపేట, నేరేడుపల్లె గ్రామాల్లో గురువారం బోయవాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాయంపేట గ్రామంలోని బీసీ కాలనీ లో బోయ కమ్యూనిటీ భవనంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెరుగు సతీష్, దేశెట్టి రవీందర్, మసికే అశోక్, బెరుగు లింగయ్య, చల్లా చంద్రమౌళి, తరుణ్‌గోపి, కన్నయ్య సూర్యప్రకాష్, భోగి ఇజ్జిగిరి, బెరుగు రాకేష్, కుల సభ్యులు మీసుగు సురేష్, మాస్కుల రాజు, చింటూ పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని నార్లపూర్ గ్రామంలో గురువారం మండల అధ్యక్షులు బండ వాసు ఆధ్వర్యంలో శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్లపూర్ వాల్మీకి సంఘ అధ్యక్షులు బండ సాంబయ్య కొబ్బరికాయ కొట్టి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు వాల్మీకి సంఘ సభ్యులు అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు నిగ్గుల సుధాకర్, బండ శ్రీనివాస్, బండ నాగరాజు, బండ రాంప్రసాద్, అలాగే యూత్ సభ్యులు భోగి సురేందర్, బండ భరత్, నిగ్గుల శివకుమార్, బండ ప్రతాప్, దేశెట్టి సాయి గణేష్, బండ వినోద్, బండ రమణ, నిగ్గుల వంశీ, నిగ్గుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ ప్రజల ఆత్మబంధువు కొమురంభీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ విముక్తి కోసం,నిజాం కార్యకలాపాల కు వ్యతిరేకంగా గెరిల్లా శైలిలో పోరాడిన పోరాటయోధుడు కొమురంభీమ్ అని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. కేయూ జర్నలిజం విభాగంలో కొమురంభీం 84వ వర్ధంతి సంద ర్భంగా పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కొమురంభీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాంనవాబు సాగిం చిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూవారితో వీరోచితంగా పోరాడిన యోధుడు, స్వయంపాలన, అస్థిత్వ ఉద్యమాల వేగుచుక్క కొమరం భీమ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ వి.సుధాకర్, డాక్టర్ కొట్టె భాస్కర్, బిక్కు నాయక్, డాక్టర్ మోటె చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం : సీపీ అంబర్‌కిషోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విద్యార్థులు, యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్‌లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్టు వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్‌డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలనుస్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు నిర్వహించనున్న వారోత్సవాల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసువిధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన 3 ఫోటోలు, 3 నిమిషాలు నిడివి గల షార్ట్ ఫిల్మ్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10*8 సైజ్ ఫోటోలను పీఆర్‌ఓకు అందజేయాలన్నారు.

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు,అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన,ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ,సైబర్ నేరాలు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి నేటి ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుందన్నారు. మరిన్ని వివరాలకు 8712685050 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదించాలన్నారు. విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌లు విడుదల చేయాలి

- టీఎస్‌జీఆర్‌ఈఏ రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్

నవతెలంగాణ-ఎక్సైజ్‌కాలనీ



కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తిరువరంగం ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం టీఎస్‌జీఆర్‌ఈఏ హనుమకొండ యూనిట్ కార్యవర్గ సమావేశం యూనిట్ అధ్యక్షులు మాదిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన రాంపూర్‌లోని సంఘ భవనంలో ఏర్పాటు చేయగా ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షనర్స్‌కు, ఉద్యోగ ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్‌లు విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీన వైఖరి విడనాడాలన్నారు. ఈహెచ్ఎస్,పీఆర్‌సీ విషయంలో కూడా ప్రభుత్వం పెన్షనర్స్, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓపికను పరీక్షించడంమానుకుని వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, యూనిట్ కార్యదర్శి సంజీవరెడ్డి, చారీ, కొమురయ్య, జగదీశ్రెడ్డి, కళా రాజేశ్వర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నలుగురి అరెస్ట్ : సీఐ

నవతెలంగాణ-కమలాపూర్



వృద్ధురాలి మెడలో నుంచి బంగారాన్ని దొంగిలించినవారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వి వరాల ప్రకారం జూలై 23న రాత్రి సమయంలో కమలాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ సమీపంలో ఒక ఇంట్లో నుండి ఒకవృద్ధ మహిళబయటికి వచ్చేక్రమంలో మాటేటి రమేష్ అనేవ్యక్తి వృద్ధురాలి మెడలో నుండి సుమారు 3తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలిస్తుండగా మొగిలిచర్ల ప్రశాంత్ సహకరించినట్లు తెలిపారు. ఈ బంగారాన్ని విక్రయించి లబ్ధిపొందాలని విషయంలో సహకరించిన పల్లెపు లక్ష్మీనారాయణ, వెనిశెట్టి పున్నంచందర్, రమేష్, ప్రశాంత్‌లను గురువారం ఉదయం 10 గంటలకు గూడూరు క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకొని వారివద్ద నుండి 29 గ్రాముల కరిగించిన బంగారపుముద్ద, రూ.20వేల నగదును స్వాధీనం చేసుకొని నలుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

దామెరలో ఉచిత పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ దీపికా మాట్లాడుతూ రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేయించాలన్నారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో రోగనిరోధక శక్తి క్షీణించడంతో పాలఉత్పత్తి శక్తి తగ్గుతుందని దీనితో రైతులకు ఆర్థికనష్టం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దామెర వీఎల్ఓ జి.లక్ష్మణ్, జేవీవో సారంగం, ఎల్ఎస్ఏ సిరాజుద్దీన్, సిబ్బంది శంకర్, సతీష్ గ్రామ పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా కుదింపు సరికాదు

నవతెలంగాణ-శాయంపేట



కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలను పార్టీలకతీతంగా అర్హులందరికీ వర్తింపజేయాలని, గతంలో ఎంపికైన లబ్ధిదారుల జాబితాను కుదించడం సరికాదని మాజీ సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపే విజయవిజయ్‌కుమార్, నాయకులు మస్కే భాస్కర్ అన్నారు. మండలంలోని మైలారంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైలారం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడానికి అప్పటి సర్పంచ్, ఎంపీటీసీలు ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై 2023 మార్చి 28న అవగాహన సదస్సు నిర్వహించి నాటి ఎమ్మెల్యే సహకారంతో మైలారం గ్రామంలో 72 మంది దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశారన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, ఎంపీడీవోలపై ఒత్తిడి తెచ్చి 72 మంది జాబితాలో బీఆర్ఎస్ కార్యకర్తల పేర్లను తొలగించి, కేవలం 60 మందితో కూడిన జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. ఇదే విషయమై దళితులు కాంగ్రెస్ నాయకులను నిలదీసినట్లు తెలిపారు. దళితులపై ప్రేమ ఉంటే పార్టీలకతీతంగా 72 మంది జాబితాతో పాటు, మరి కొంతమంది అర్హులకు ఎమ్మెల్యే చొరవతో కార్పొరేషన్ రుణాలు అందేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి దళితులే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత కాలనీవాసులు పాల్గొన్నారు.

శాయంపేట విద్యుత్ ఏఈగా చందులాల్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎన్పీడీసీఎల్ ఏఈ గా చందూలాల్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగా విధుల్లో చేరిన ఏఈ చందులాల్ ను పరకాల ఏడి దేవేందర్ నాయక్, లైన్మెన్ లు రాజ్ కుమార్, సోమ్లా నాయక్, ఏఎల్ఎం స్వామి, ఐలేష్, సంతోష్, సాగర్, శ్రీకాంత్, విష్ణు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందిస్తే తక్షణమే పరిష్కరిస్తానని ఏఈ చందులాల్ తెలిపారు.

19న రౌండ్ టేబుల్ సమావేశం

తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సేవానాయక్ రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యారంగంలో వస్తున్న మార్పుల గురించి రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు సేవానాయక్ రమణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 19న మధ్యాహ్నం 2గంటలకు జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనం (ఏఐటీయూసీ కార్యాలయం)లో 'విద్యారంగంలో వస్తున్న మార్పుల గురించి' రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిధులుగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ(తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి), టి లింగా రెడ్డి(డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఈసీ మెంబర్) పాల్గొంటారని తెలిపారు. మేధావులు కార్మికులు విద్యార్థి సంఘాల ఉపాధ్యాయ సంఘాలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మల్హార్‌లో 4.60లక్షల చేపలు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వం మత్స్యకారులను ఆర్థికంగా చేయుతను అందించేందుకు ఉచితంగా చేపల పంపిణీ చేపడుతోంది. ఇందులో భాగంగా మండలంలో గురువారం ప్రభుత్వం అందించే ఉచిత చేపల పంపిణీ కార్యక్రమాన్ని చేప ట్టారు. మండలంలోని తాడిచెర్ల, పెద్దతూండ్ల,కొండంపేట,నాచారం, ఆమె సాన్‌పల్లి తదితర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలతోపాటు రుద్రారం, వళ్లెంకుంట,దుబ్బపేట,మల్లారం తదితర గ్రామపంచాయతీలకు మొత్తం 4.60లక్షల చేప పిల్లలను పంపిణీ చేపట్టారు. పంపిణీ చేసిన చేపల్లో రవ్వబొచ్చ, బంగారు తీగ తదితర రకాలు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, మత్స్యకార సంఘాలు, మత్స్యకారులు పాల్గొన్నారు.

ఆడిషనల్ ఎస్పీ బోనాల కిషన్‌కు శుభాకాంక్షలు : బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బోనాల కిషన్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కాటారం డీఎస్పీగా, సీఐగా విధులు నిర్వహించినట్లుగా రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుర్ర సమ్మయ్య గౌడ్, పోల్ తిరుపతి పటేల్ పాల్గొన్నారు.

మోడల్ ప్రిన్స్‌పాల్‌కు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధి జంగిడిపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇటీవల ప్రిన్స్‌పాల్‌గా బాధ్యతలు చేపట్టిన పూర్ణచందర్‌రావును గురువారం మోడల్ స్కూల్ మాజీ విద్యాకమిటీ చైర్మన్ జంగిడి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు.


కేటీకే ఓసీ-త్రీలో ఉద్యోగులకు యూనిఫామ్స్ పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వారాజ్ పల్లి లో ఏర్పడ్డ సింగరేణి ఓసి త్రి లో గురువారం నూతనంగా మారిన యూనిఫార్మ్‌లను మేనేజర్లు భానుప్రసాద్, రాంబాబు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ భానుప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు నైలాన్ టీషర్టులు ధరించడం మానివేసి, నూతన యూనిఫార్మ్ ధరించడం ద్వారా ప్రమాణాలను పాటించవచ్చన్నారు. ప్రతి ఉద్యోగి ఈ యూనిఫామ్స్ వాడాలన్నారు.

ఉదయశ్రీకి శుభాకాంక్షలు : జీఎం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



ఉత్తరాఖండ్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీడెహ్రాడూన్‌లో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగిన ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టార్ అథ్లెటిక్స్ పోటీ లలో ఉదయ శ్రీ పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించింది. గురువారం భూపాల పల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి ఏరియా కేటీకే-6 ఇంక్లైన్ లో జనరల్ మజ్దూర్ గా పనిచేస్తున్న ఉదయశ్రీ కోల్ ఇండియా తరపున ప్రాతినిధ్యం వహిస్తూ 4X100 మీటర్స్ రిలే రేసులో పాల్గొని బ్రాంజ్ మెడల్ సాధించింది. ఉదయ శ్రీకి జీఎం తో పాటు ఎస్ఓటు జిఎం కవీంద్ర, ఏరియా పర్సనల్ మేనేజర్ మారుతి అభినందనలు తెలిపారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత


నవతెలంగాణ-గణపురం



మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన గాజ రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతనితో కలిసి చదువుకున్న పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు రూ.15 వేల ఆర్థిక సాయాన్ని గురువారం అం దజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ దూడపాక శ్రీనివాస్, ఎండి మహబూబ్, పసునూటి మహేందర్ భూక్య హరిలాల్, కుక్క ముడి రమేష్, ఆకుల సంపత్, వీరగోని రాజు పెం డెల జితేందర్, చేకూరి అశోక్, శ్రీరామ్, వేణు, తిప్పని విష్ణు, కొడారి దేవేందర్ పిల్లి రాజేంద్రప్రసాద్, తిరుపతి, నల్లగొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నదీహారతి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలతో గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ మాజీ ధర్మకర్త శ్యాంసుందర్ దేవుడా అర్చకులు, వేధ పండితులు,సిబ్బంది, గ్రామస్తులు ,భక్తులు, మహి ళలు, భూపాలపల్లి సేవాసమితి, కరీంనగర్ అన్నమయ్య సేవాసమితి సభ్య లు పాల్గొన్నారు.

బాధితుడికి ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన అల్లకొండ కొమురయ్య కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సహకా రంతో రూ. 2లక్షల50వేల ఎల్ఓసి మంజూరైంది. గురువారం బాధితుడి భార్యకు సతీష్‌గౌడ్ అందజేశారు. కొమురయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని ని మ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసు కువెళ్లగా ఎల్ఓసీ మంజూరు చేయించినందుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొంతుల శ్రీనివాస్ ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలం బెగ్లూరు గ్రామానికి చెందిన దోమల రమేష్(30), ముల్కల లక్ష్మీనారాయణ ఇద్దరు కలిసి పొ లం వద్దకు బైక్‌పై వెళ్తున్నారు. మార్గమధ్యలో ఎల్అండ్‌టి రోడ్డు వద్ద సూరారం నుండి కుదురుపల్లి వెళు న్న ఇసుక లారీ బైక్‌ను ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ అతివేగంగా నడిపి బైక్‌ను ఢీకొట్టగా దోమల రమేష్ లారీ ముందు టైరు కింద పడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బైక్ వెనకాల కూర్చున్న లక్ష్మీనారాయణ తలకు దెబ్బలు తగలగా మహదేపూర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుండి మె రుగైన వైద్యం కోసం వరంగల్ తీసుకెళ్లారు. మృతుడి భార్య దోమల జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నేషనల్ హైవే రోడ్డు సర్వే అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-మహదేవపూర్



మండలంలోని కాళేశ్వరం గ్రామంలో నేషనల్ హైవే రోడ్డుకు సర్వే చేయ డానికి వచ్చిన అధికారులను గురువారం కొంతమంది రైతులు అడ్డుకున్నారు. దీంతో సర్వే అధికారులు సర్వే చేయకుండా వెనుదిరిగి వెళ్లారు. మరి కొంతమంది రైతులు సానుకూలంగా స్పందించినప్పటికీ కొంతమంది అభ్యంతరం తెలపడంతో ఏం చేయలేక అధికారులు సర్వే చేయకుండా వెళ్లిపోయారు. నేషనల్ హైవే ఎన్‌హెచ్-353 సంబంధించి భూసేకరణ, ఎంజాయ్ మెంట్ సర్వే చేసేందుకు ఎన్‌హెచ్ డిఈ కిరణ్ కుమార్, ఎన్‌హెచ్ ఏఈలు, డిప్యూటీ తహసీల్దార్ క్రిష్ణ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ గణేష్ జాదవ్, సర్వేయర్ రాజ రమేష్, ఆర్ఐ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హైవే రోడ్డుకు కింద భూమి కోల్పోతున్న రైతులతో సంప్రదించి మాట్లాడారు. చాలామంది రైతులు సానుకూలంగా స్పందిందించి సర్వే చేయుటకు ఒప్పుకున్నారు. కానీ కొందరు రైతులు భూసేకరణకు అభ్యంతరం తెలుపుతూ సర్వే కి సహకరించ లేదు. దీంతో వచ్చిన సర్వే బృందం సర్వే చేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు.

మెడికల్ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



వైద్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెడికల్ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలను సందర్శించారు.ఈ సందరేగా మెడికల్ కళాశాలప్రొఫెసర్లు, సింగరేణి జి.యం, వైద్య కళాశాల కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ వైద్య కళాశాలను పూర్తి స్థాయిలో నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. వైద్య కళాశాలలో 120 మంది బాలికలు, 80 మంది బాలురు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని సింగరేణి అధికారులతో చర్చించి అదనంగా రా మప్ప కాలనిలో ఒక బ్లాక్, 14 క్వార్టర్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వైద్య కళాశాల భవన నిర్మాణానికి పెండింగ్ ఉన్న బకాయిలు మంజూరు చేస్తామని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కళాశాల భవనాన్ని సంవత్సరం కాలంలో పూర్తి చేయిస్తామని అన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వ హణకు అవసరమయ్యే ప్రాక్టికల్ ల్యాబ్, లెక్చరర్ హాల్ ను 20 రోజులలో అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థు లు కళాశాల నుండి జిల్లా ఆసుపత్రికి వెళ్ళడానికి 2 బస్సులు ఏర్పాటు చేస్తామని 21వ తేదీ నుండి రెం డవ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారం భించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని ప్రభుత్వం తరుపున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు అడ్మిషన్లు పూర్తి కాగానే క్లాసులు ప్రారం భించాలని తెలిపారు. వైద్య కళాశాల అధ్యాపకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం రామప్ప కాలనిలో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం కేటాయించిన క్వార్టర్లను సింగరేణి జియం తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిన్ టెం డెంట్ నవీన్ కుమార్, సింగరేణి జి యం హబీబ్ హుస్సేన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి సందేశాలు స్ఫూర్తిదాయకం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

వాల్మీకి సందేశాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి సందేశాలు సమాజాన్ని సద్గుణ మార్గంలో నడిపేవిధంగా ఉంటాయని అన్నారు. వాల్మీకి జీవితం, సాహిత్య సేవలు, సమాజానికి ఎంతో ఆచరణాత్మకమని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ వాల్మీకి, ప్రాచీన భారతీయ సంస్క తి, సాహిత్యంలో ప్రముఖ వ్యక్తి అని అన్నారు. రామాయణం వంటి మహా కావ్యాన్ని రచించి, సామాన్య ప్రజలకు నైతికత, ధర్మం, జీవన సారాన్ని నేర్పించారని అన్నారు. వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహం, బీపీ పరీక్షలు చేయాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మధుమేహ, బీపీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో ఆరోగ్య కార్యకలాపాలపై వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. పోషకాహారలోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్చాలని తెలిపారు. చిన్నా రుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సమితి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. యాస్పిరేషనల్ బ్లాకు మండలాలైన పలిమెల, మహా ముత్తారంలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ఏఎన్సీ రిజిస్ట్రేషన్స్ 98 శాతం జరుగుతున్నాయని నూరుశాతం చేయాలని అన్నారు. ఆరోగ్య సేవల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాల విస్తరణ, టీకాల పంపిణీ, మాతాశిశు సంరక్షణ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణను వైద్యాధి కారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా వైద్య సేవల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంపై ప్రణాళికలు రూపొందించారలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యా సం స్థలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నిరంతరం వైద్య సిబ్బం దికి శిక్షణ ఇవ్వడం, అత్యవసర చికిత్స సేవలను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై వైద్యాధికారులు దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యానికి ధికారి డా మధుసూదన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కొమురయ్య, డాక్టర్ రవి రాథోడ్, పిఓలు డాక్టర్ శ్రీదేవి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి పథకం అర్హులైన పేదలందరికీ అందాలి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం అర్హులైన నిరుపేదలకు అందాలని జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ్ చందర్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేతో కలసి అన్ని శాఖల అధికారులతో అభివ ద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు, రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలని అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు. రుణాలు పొందిన లబ్ధిదారులకు సకాలంలో సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విడతల వారీగా సబ్సిడీ మంజూరు చేయడం వల్ల లబ్ధిదారులకు ఆర్థికభారం ఆవుతుందని ఆయన తెలిపారు. సకాలంలో సబ్సిడీ జమ కాకపోవడం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోయి లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ఎక్కువ మంది లబ్ధిదారులు వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ పథకం వల్ల పేదల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. కోపరేటివ్ లేబర్ సొసైటీలు ఐదు ఉండగా ఒకటి ఎస్సి, ఒకటి ఎస్టికి ఉన్నదని, ఎలాంటి కొలేట్రాల్ సెక్యూరిటీ లేకుండా ఎస్సీలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు అన్ని బ్యాంకుల కంట్రోలర్లు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కులో స్థల కేటాయింపులో ఎస్సీలకు రోస్టర్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎంను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు ఉంటారని వారందరికీ పోషకాలతో కూడిన ఆహారం అందించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను నిరంతర పర్యవేక్షణ చేయాలని సంక్షేమ అధికారిని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో ఇల్లు లేని నిరుపేద ఎస్సిలకు ఇండ్లు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. మరుగుదొడ్లు లేని ఎస్సి కుటుంబాలను గుర్తించి మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి వినియోగించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో తక్షణమే ఎస్ఐఆర్ నమోదు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విచారణ పేరుతో కాలయాపన చేయొద్దని ఆయన తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదులో ఎలాంటి విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాల నుండి వేతనాలు తీసుకుంటున్నామని ప్రజలకు సేవలందించాలని సూచించారు. దేశం మొత్తం పర్యటిస్తూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, విధుల నిర్వహణ సక్రమంగా చేయకపోతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎస్సి కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అన్ని శాఖల్లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలుతీరును సమీక్షించి జిల్లా కలెక్టర్ ను, ఎస్పి, అధికారులను అభినందించారు. ఈ సమీక్షా సమావేశంలో జాతీయ ఎస్సి కమిషన్ సంచాలకులు డా సునీల్ కుమార్ బాబు, రీసెర్చ్ అధికారి వరప్రసాద్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మిఎస్సి అభివ ద్ధి అధికారి సునీత, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

స్ట్రక్చరల్ సమావేశాలు ఏర్పాటు చేయాలి

- కార్మిక సమస్యలు పరిష్కరించాలి : సిఐటియూ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి యాజమాన్యం స్ట్రక్చరల్ సమావేశాలు ఏర్పాటు చేసి, అపరిష్క తంగా ఉన్న అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయు- సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మంద నరసింహరావు డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి ఏరియాలని కేటీకే-5 ఇంక్లైన్ ఆవరణలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వార సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికలు జరిగి 10 నెలలు కావస్తున్న సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం చొరవ చూపటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటు చేసి సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్ కంపెనీ భరించాలని అన్నారు. సింగరేణిలో పరిష్కారం కావాల్సిన అలవెన్స్ లో ప్రధానంగా సూపర్వైజర్ల కన్వెన్షన్ బంగ్లా అప్ కీప్ అలవెన్స్, చార్జర్ పరేడ్ రిస్క్యూ అలవెన్స్, టీఏడీఏ రోజు సవరించాలని కోరారు. మారు పేర్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు చిలకాల డిమాండ్ ను పరిష్కారం చేయాలని అన్నారు. విజిలెన్స్ పేరుతో పెండింగ్ ఉన్న డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హాస్పిటల్ సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉన్న పది లక్షల వడ్డీ రేంబర్స్మెంట్ చేయాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. సింగరేణి రక్షించబడాలంటే రాజకీయ జోక్యాన్ని లేకుండా చేయాలని, కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 33 వేల కోట్ల రూపాయల బకాయి చెల్లించాలని సూచించారు. కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం క్లాత్ నేవీ బ్లూ గతంలో ఇచ్చినవి కొంత క్వాలిటీ గా ఉండేవని గుర్తు చేశారు. వాటి స్థానంలో ఇప్పుడు లైట్ గ్రే కలర్ నాసిరకం యూనిఫామ్ ఇస్తున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని యాజమాన్యం వెంటనే పునర్ సమీక్షించి గతంలో లాగా యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొత్త టీచర్లొచ్చారు...

- విధుల్లో చేరిన 7 మంది

నవతెలంగాణ-మల్హర్‌రావు

డీఎస్సీ-2024 ప్రక్రియ ద్వారా నియామకమైన కొత్త టీచర్లు బడిబాట పట్టారు. కౌన్సెలింగ్ ద్వారా బుధవారం వరకు పోస్టింగ్ కేటాయింపు ప్రక్రియ కొనసాగింది. నియామకమైన ఉపాధ్యాయులు గురువారం ఉదయం వారు ఎంచుకున్న పాఠశాలలకు వెళ్లి విధుల్లో చేరారు. మండల విద్యాధికారి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రిపోర్టు చేశారు. మరోవైపు ఇదివరకు బదిలీ అయి పాత స్థానాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రిలీవ్ అయ్యారు. వారు ఇదివరకు ఎంచుకున్న స్థానాల్లో విధుల్లో చేరారు. డీఎస్సీ ద్వారా నియామకమైన 7 మంది ఉపాధ్యాయులు సంబంధిత పాఠ శాలల్లో విధుల్లో చేరడంతో వీరు కొత్త పాఠశాలల్లో రిపోర్టు చేశారు.

నియామకం ఇలా....

మెగా డీఎస్సీ ద్వారా మండలంలో ఏడు పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే మండలంలో మొత్తం 125 పోస్టులు మంజూరు కాగా, ప్రస్తుతం 102 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మరో 13 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. తాజాగా చేపట్టిన డీఎస్సీలో 18 పోస్టులు భర్తీ కావాల్సి ఉండగా,7 మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 13 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరో డీఎస్సీ ద్వారా త్వరలో ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో ఈ డీఎస్సీలో కొలువులు దక్కని వారు పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతున్నారు. పూర్తిస్థాయిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు నిరుద్యోగ అభ్యర్థులకు మేలు చేకూరనుంది. డీఎస్సీ ద్వారా పోస్టులు భర్తీ చేయడంపై ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు కొలువులు దక్కించుకున్న అభ్యర్థుల కుటుంబ సభ్యుల్లో హర్షం వ్యక్తమవుతుంది.



మండలానికి 47 టీచర్లు మంజూరు 45 మంది పాఠశాలలో చేరిక

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని పలు పాఠశాలలకు 2024 డీఎస్సీలో ఎంపికైన టీచర్లను మహాదేవపురం మండలానికి 47 మంది కేటాయించగా అందులో నుండి45 వివిధ పాఠశాలలో గురువారం చేరినట్టు ఎంఈఓ డి శంకరయ్య తెలిపారు. ఒకరు స్కూల్ అసిస్టెంట్, మరొకరు ఎస్జిటి ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతానికి మండలంలోని కొంత ఉపాధ్యాయుల కొరత తీరినట్టు అయినట్టు ఆయన తెలిపారు ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు.

జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి

- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్



నవతెలంగాణ-జనగామ

మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞానగని మ హర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషాషేక్ అన్నారు. కలెక్టరేట్ లో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో మహర్షివాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, వివిధశాఖలకు చెందిన అధికారులు, వాల్మీకిబోయ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం చదివినప్పుడల్లా అందరికి ఆదికవి వాల్మీకి గుర్తుకు వస్తారన్నారు. ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శ కావ్యం రామాయణమని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామన్నారు.

రామాయణంలో మానవవిలువలు గురించి, మనిషి ఎలా ఉండాలో తెలియచేసిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయకమన్నారు. ప్రతీరోజు మనం చేసే పనుల్లో మానవత దృక్పథం కలిగి ఉండాలని, అలాగే చేసే ప్రతీ పనిని అంకితభావంతో చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివద్ధి శాఖ అధికారి రవీందర్, కలెక్టరెట్ ఏఓ మన్సుర్, వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు రాజు, గౌరవ అధ్యక్షులు యాదగిరి , ఉపాధ్యక్షులు రాజు భూపతి, జనరల్ సెక్రటరీ వెంకటేశం, వివిధ శాఖలకి చెందిన అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారిగా కరుణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల వ్యవసాయ అధికారిగా ఏ.కరుణాకర్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.నూ తనంగా బాధ్యతలు స్వీకరించిన కరుణాకర్‌రెడ్డికి ఫర్టిలైజర్ యజమానులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కర్ణాకర్‌రెడ్డి రైతులు ఎలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలు అందిస్తానన్నారు.

కాంగ్రెస్ జెండా మోసినవారిని విస్మరిస్తారా...?

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేక పోయినా ఎన్నోఏళ్లుగా శ్రమిస్తూ పార్టీ జెండామోసినవారమని నామినేటెడ్ పదవుల్లో తమను ఎలా విస్మరిస్తారాని కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం మండల ప్రధాన కార్యదర్శి నారగోని పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో బస్టాండ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళా కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలో సభ్యత్వం లేనివారికి నామినేటెడ్ పదవులు ఎమ్మెల్యే కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు నారగోని సరిత, బావగోని సుమలత, చింత రాణి, కనకలక్ష్మి,లావణ్య, ఎల్లమ్మ, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

నవతెలంగాణ-లింగాలఘణపురం



గ్రామాల్లో మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బండ్లగూడెం రైతువేదికలో శిక్షణ శిబిరాన్ని మంచినీటి సరఫర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏఈ రోహిణి మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలపై సహాయకులకు అవగాహన కల్పించారు. చేతిపంపుల మరమ్మతులు, నీటి సరఫరా పైపులైన్ గేట్‌వాల్స్ మరమ్మతులు, నాణ్యత ప్రమాణాలు, అంశాలపై నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ శ్రీను, వివిధ గ్రామాల సహాయకులకు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం ఘటనలో ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-బచ్చన్నపేట

యువతి అదృశ్యమైన కేసులో ఇద్దరుఅనుమానితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడవటూర్‌కు చెందిన యువతి ఈనెల 15నసాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. ఇందులో బచ్చన్నపేటకి చెందిన ఓ వ్యక్తి, సలాక్‌పూర్‌కు చెందిన మరో వ్యక్తి పై అనుమానం ఉందని యువతీ తండ్రి చేసిన ఫిర్యాదుమేరకు వారిద్దరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన గాదపాక సోమయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం కాంగ్రెస్ మండల నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి సుభాష్, రెహమాన్,ఎడవెల్లి వెంకన్న, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక నర్సయ్య ఎడవెల్లి ఐలయ్య ఎడవెల్లి కుమార్, గాదెపాక శ్రీధర్, గాదెపాక ప్రణయ్ కుమార్, ఎడవెల్లి సంపత్, గాదెపాక రంజిత్, గాదెపాక ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పిటిసి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



కొరకల మండల మాజీ జెడ్పిటిసి కేలో సత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆమెను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఎంఎల్సీ ఓటరు నమోదుకు శ్రీకారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం బచ్చన్నపేట మండల శాఖ గురువారం మండలంలోని అన్ని పాఠశాలల్లో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియచేస్తూ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎంఎల్సి ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే సంఘము తపస్‌సంఘం మాత్రమే అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకా ర్యదర్శి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు, కార్యదర్శి నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముసిని వేణుగోపాల్, ఉగ్ర రాములు , కోటి తదితరులు పాల్గొన్నారు.

జనగామ ఏఎంసీ వైస్‌చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-లింగాలఘణపురం

వాసవి క్లబ్అఫ్ ఆర్యవైశ్య సంఘం లింగాలఘణపురం ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన కొల్లూరు శివ అలియాస్ నర్సింహులకు ఆర్యవైశ్యసంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌అధ్యక్షులు దారంఅశోక్, ప్రధాన కార్యదర్శి గోడిశాల శివరామకృష్ణ, కోశాధికారి మెతుకు అనంత రాములు, క్లబ్ సభ్యులు కొడతాల సంపత్, బెలిదే శ్రీధర్, గాదె రమేష్, గాదె విద్యాసాగర్, దేవునూరి రమణ, కటకం రాము, వనమాల ఉప్పలయ్య, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రైతులు సుభిక్షంగా ఉండాలి : ఏఎంసీ చైర్‌పర్సన్ లావణ్యశిరీష్ రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రైతులు సుభిక్షంగా ఉండాలని స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్‌రెడ్డి అన్నారు. రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న చిల్పూర్‌గుట్ట బుగులు వెంకటేశ్వర దేవస్థానాన్ని గురువారం కుటుంబసభ్యులు, పాలక మండలి సభ్యులు, పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. దైవసన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనకు వెంకటేశ్వరుడి ఆశీస్సులతో పదవీ దక్కిందని, తనకు అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర, సహకరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు , పార్టీ ప్రతినిధులు, రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, డైరెక్టర్లు పేరాల సుధాకర్, మాదిరెడ్డి యశ్వంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి పత్తి కొనుగోళ్లు ప్రారంభం : కలెక్టర్

- నాణ్యతా ప్రమాణాలు తప్పకుండా కలిగి ఉండాలి



నవతెలంగాణ-జనగామ

నేటి నుండి జిన్నింగ్ మిల్లుల్లో సిసిఐ ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం పత్తి కొనుగోలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ తెలిపారు. పత్తి కొనుగోలు సంబంధించి గురువారం మినీ కాన్ఫెరెన్స్ హల్‌లో కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లా వ్యాప్తంగా 1,25, 925 ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 1,00,740.55 టన్నుల దిగుబడి అంచనా వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులందరూ 8శాతానికి పత్తి తేమఉండేలాగా చూసుకొని తీసుకువచ్చి మద్దతు ధర రూ.7,521లు పొందాలని తెలియజేశారు. 8 శాతం నుండి తేమ శాతం పెరిగిన ప్రతిఒక్క శాతా నికి ఒక శాతం చొప్పున ధర తగ్గుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించి సరైన తేమశాతంతో పత్తిని తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని కోరారు.

ఈసారి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన వాట్సాప్‌చాట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 88972 811 11 నెంబర్‌ను మొబైల్లో సేవ్ చేసుకొని హాయ్ అని టైప్ చేయడం ద్వారా కాటన్‌అమ్మకం, అర్హత, తక్పట్టి వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లో వేచి ఉండే సమయం వంటి వివరాల్లో తెలుసుకోవచ్చన్నారు. సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని ఆధార్ ప్రామాణికత ఉండే విధంగా ముందుగానే సరిచూసుకొని రావాలన్నారు. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని...రైతులు తమ ఆధార్కు అనుసంధానమైనటువంటి బ్యాంకు ఖాతా యాక్టివ్గా ఉండేలా చూసుకోవలన్నారు.

తూనికలు,కొలతలు శాఖ అధికారులను, జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మి ల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలె క్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘ టన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధి కారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ వేణు మాధవ్, జిల్లా రవాణా శాఖ అధికారి ఖలీల్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాములు, సీసీఐ అధికారులు నర్సి రెడ్డి, తిరుపతి రెడ్డి, ఏఎంసీ సెక్రటరీ లు, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

పరిమితికి మించి కూలీలను తరలిస్తే చర్యలు

- పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పరిమితికి మించి ఆటోలలో కూలీలను తరలిస్తే చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం వాహనాల తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న ఆటోలను ఎస్సై మోడం సాయిప్రసన్నకుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి 18 నుండి 25 మంది వరకు తరలించడంతో ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. ప్రమాదాలు జరిగితే ఊపిరి ఆడక ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందన్నారు. 20 మంది కూలీలతో ఆటో డ్రైవర్లు అతివేగంగా వెళుతున్నారన్నారు. ఎక్కువమంది కూలీలను తీసుకెళ్లే ఆటోలను కట్టడి చేసేందుకు చర్యలు చేపడతామని వివరించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రాణాలను కాపాడుకునేందుకు తక్కువమంది కూలీలను తరలించాలని, ఆటోలకు ఇన్సూరెన్స్ తో పాటు అన్ని రకాల పత్రాలు ఉండాలని, డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

ఖరీఫ్‌సీజన్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమెప్రారంభించారు. రైతులు పండించిన వరిధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500లు బోనస్ ప్రకటించిందని మార్కెట్ ధరతో పాటు బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించినా రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్నరకం వడ్లను, దొడ్డురకం వడ్లను, వేరువేరుగా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కాంటా అయిన వెంటనే రైతులకు రెండు, మూడు రోజుల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల్లోనే రూ.18 వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు మరో 3,4 నెలలలో మరో రూ.12 వేల కోట్ల రుణాలు మాఫీ చేనునట్లు తెలిపారు. 43 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగిందని. మిగతా రైతులకు రుణమాఫీకాని వారు అధైర్యపడవద్దని వారికి కూడా త్వరలోనే రుణమాఫీ, జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి సమస్యలు వచ్చినా, అవకతవకలు జరిగిన, వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

అనంతరం మండల కేంద్రంలోని బయన్నవాగు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 3 లక్షల చేప పిల్లలు పోశారు. దీని ద్వారా మత్స్యకార కులవృత్తుల వారికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కు మొగుళ్ళ చెరువు దగ్గర 25 ఎకరాల ప్రభుత్వస్థలం పరిశీలించి స్కూల్ ఏర్పాటు చేసేందుకు అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్. జిల్లా మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల అ ధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్





బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ. పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్, కొడకండ్ల ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి అంజయ్య, ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందే యాకయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి. బీసీ సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతే రాజు, మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు

పాలకుర్తి : రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో మల్లంపల్లిలో, తొర్రూరు సొసైటీ ఆధ్వర్యంలో తొర్రూరులో, ఐకెపి ఆధ్వర్యంలో అయ్యంగారి పల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఎస్సినీ రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న దఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500లు బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దష్టికి తీసుకురావాలని సూచించారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.

కాంటా అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సొసైటీల చైర్మన్లు గోనే మైసిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, డి ఆర్ డి ఓ పి డ వసంత, డిసిఎస్ ఓ సరస్వతి, డి సి ఓ రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం పిట్టల నరేందర్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు గిరగాని సుధారాణి, మండల కార్యదర్శి ప్రమీల, తొర్రూరు సొసైటీ సీఈఓ మాసంపల్లి రణధీర్, పాలకుర్తి సొసైటీ అకౌంటెంట్ మధుకర్ రావు, సిసి కారుపోతుల వెంకటేశ్వర్లు తో పాటు సొసైటీల డైరెక్టర్లు సుధాకర్, ప్రభాకర్, చింతం వెంకన్న, ఐకెపి సీఏలు, సొసైటీ, ఐకెపి సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-జనగామ

నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరెట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు సంబంధించిన పురోగతిపై తహసీల్దార్, ఎంపీడీఓ, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి జిల్లాలో దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. మండలస్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం కావాలన్నారు. మండలానికి ఇచ్చిన యాక్షన్ ప్లాన్ ప్రకారంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ జరగాలని, ప్రతీ గ్రామ పంచాయతీ వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, క్షేత్రస్థాయి పరిశీలన, తదితర పూర్తి వివరాలు అధికారులు కలిగిఉండాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు.తహసీల్దార్, ఎంపీడీఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ఇరిగేషన్ సంబంధితశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల న్నారు. అవసరమైతే మండలస్థాయిలో కూడా హెల్ప్‌లైన్ పెట్టుకోవాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రతీరోజు టెలి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసుకుని ప్రతీరోజు ఎన్ని దరఖాస్తులు పూర్తి చేశారనే అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. క్షేత్ర



స్థాయి పరిశీలనకి దరఖాస్తుదారులు ఎవరైతే ముందుకు వస్తారో అలాంటి వారి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ముందుగా క్లియర్ చేయాలన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓ, రెవెన్యూ ఇన్స్పెక్టర్, పంచాయతీ సెక్రటరీ, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలకు సంబందించిన అధికారులు సమన్వయము గా పని చేసి ప్రతీ అప్లికేషన్‌ను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టరెట్ ఏవో మన్సుర్ , తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సందేశం నవతరానికి స్ఫూర్తి

నవతెలంగాణ-పాలకుర్తి



రామాయణ సృష్టి కర్త వాల్మీకి మహర్షి అందించిన సందేశ స్ఫూర్తి నవతరానికి స్ఫూర్తి దాయక మని కాంగ్రెస్ నాయకలు నీరట చంద్రయ్య అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని గురువారం మండలంలోని వల్మిడీలో వాల్మీకి మహర్షి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ వారసత్వ సంపదగా అలరారుతున్న వల్మిడి గ్రామ వైభవాన్ని, వాల్మీకి మహర్షి స్ఫూర్తిని,రామాయణ సందేశాన్ని అందుకోని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు చక్రవర్తుల కళ్యాణ సుందరాచార్యులు, గ్రామస్తులు గజ్జి శ్రీనివాస్, చెరుకు ప్రభాకర్, వీరమల్ల రామకష్ణ, బొజ్జ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జేపసి నాయకులు ప్రభుత్వంతో మాట్లాడి ఏం సాధించారు

- నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి



నవతెలంగాణ-సుబేదారి

జేపసి నాయకులుగా చెప్పుకునే వారు ప్రభుత్వంతో మాట్లాడి ఏం సాధించారని నాన్‌గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. ఆయన మాట్లాడుతూ జేఏసీ నేటి వరకు ప్రత్యక్షంగా ప్రభుత్వంతో మాట్లాడి మన ఉద్యోగులకు న్యాయం చేసే అవకాశం లేదనేది ప్రత్యక్షంగా మనకు కనిపిస్తుందన్నారు. మరి ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు,పెన్షనర్లకు సంఘాలు ఉన్నాయని సెప్టెంబర్ నెల వేతనంలో ఒకరు రూ.100 కోట్లు అని, మరొకరు రూ.130 కోట్లు అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లకు కూడా ట్రెజరీలో ఒక రోజు మూల వేతనం కట్ చేసి ఇచ్చిన నాయకులు, కట్ చేసిన డబ్బులు ఎన్ని అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఇచ్చినవి ఎన్ని మన తెలంగాణలో గల మొత్తం సంఖ్య ఎంత అందులో గెజిటెడ్ ఎంత నాన్ గెజిటెడ్ ఎంత అనే వివరాలు ఇప్పటివరకు తెలియజేయలేదని అన్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న 5డీఏలు ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నబిల్లులు,పిఆర్‌సి నివేదికలు తెప్పించుకొని అమలుచేయాలని ట్రెంగ సంఘం ముఖ్య మంత్రి కి విజ్ఞప్తి చేసినామన్నారు.

ఈ సమావేశంలో ట్రెంగ రాష్ట్ర కార్యదర్శి పట్టల విజయ్‌బాబు, గౌరవాధ్యక్షులు మాచపెల్లి శేఖర్, ఉపాధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, భూక్యా నరసింహనాయక్, ప్రచార కార్యదర్శి మహ్మద్‌గౌస్, పెండ్లి రంజిత్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, కార్యదర్శి మేకల రమేష్ , కోశాధికారి పులుసారి దామోదర్, కార్యవర్గ సభ్యులు వరంగల్‌జిల్లా అధ్యక్షులు భూక్యా కస్న, కార్యదర్శి మార్త కష్ణస్వామి, ఉపాధ్యక్షులు నరేందర్, రజాక్, కార్యవర్గ సభ్యులు జనగామ జిల్లా అధ్యక్షులు దండు ఉపేందర్‌లు పాల్గొన్నారు.

వేళకు బస్సు నడిపించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-దేవరుప్పుల



జనగామ నుంచి రామరాజు పల్లి గ్రామానికి సాయంత్రం వచ్చే బస్సును 7.30 గంటల కు కాకుండా విద్యార్థుల సమయం దృష్ట్యా నడపాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమగౌడ్ వినతిపత్రం అందజేశారు. గురువారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మండల ప్రభుత్వపాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని నిధులున్నా పనులు పూర్తిచేయడం లేదని సుమ తెలిపారు. రామరాజుపల్లి గ్రామానికి వచ్చే బస్సు విద్యార్థుల సౌకర్యార్థం నడిపి న్యాయం చేయాలని కోరారు. కొన్ని సందర్భాల్లో సాయంత్రం వేళల్లో ఆర్టీసీ అధికారులు చెప్పకుండానే బస్సును నిలిపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్టీసీ అధికారులతో చర్చించి రెండు గ్రామాల విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చందన, స్నేహ, నవ్య, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను విమర్శించే స్థాయి లేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించే స్థాయి తాటికొండ రాజయ్యకు లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాపోలు రామ్మూ ర్తి విమర్శించారు. గురువారం రఘు నాథపల్లి మండలం కంచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అంది స్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు తుమ్మ విజయమేరి, జోజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు ఓరు గంటి మనోహర్ పాల్గొన్నారు.

వెలివేస్తున్నారు.. న్యాయం చేయండి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఒకే సామాజిక వర్గానికి చెందిన పాలిభాగస్తులు తమ కుటుంబాన్ని ఏ కార్యక్రమాల్లో పాల్గొనకుండా వెలివేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన బాధితులు తోటకూరి ఉపేంద్ర, ఎల్లయ్య దంపతులు వేడుకుంటున్నారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో రెండేండ్ల కిందట ఉత్తర పట్టేఉన్న ఓ సామాజిక వర్గం రెండుగా చీలికయిందన్నారు. ఈ క్రమంలోనే తాము కష్టించి కూడగట్టుకుని చిట్టీ వేసుకున్న డబ్బులు సైతం ఇవ్వలేదని వాపోయారు. ఇటీవల పాలివారైన ఓ కుటుంబంలో వ్యక్తి చనిపోగా కట్టుబాటు కార్యక్రమాలకు తాము వెళితే దుర్భాషలాడుతూ తమను గెంటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎవరిని ఇబ్బందులు పెట్టలేదని, ఇబ్బందులకు గురిచేయడం సరికాదని కన్నీరుమున్నీరయ్యారు. తమకు న్యాయంచేయాలని పోలీసులను ఆశ్రయించినట్లు బాధితులు తెలిపారు.

అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల

డోర్నకల్ ప్రాజెక్టు మెయిన్ అంగన్‌వాడీ టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని అంగనవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకులు కార్యదర్శి నీలాదేవి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డోర్నకల్ సీడీపీఓ లక్ష్మికి గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అంగన్‌వాడీలకు ఆర్థిక శాఖలో పూర్తి వేతనం చెల్లించే విధంగా ట్రెజ రీలో అప్‌డేట్ చేయాలని చెప్పారు. వారికి హెల్పర్స్‌ను నియమించడంతో పా టు ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులు, ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట ప్రాజెక్టు అధ్యక్షురాలు సరోజ, విక్టోరియా, టి పద్మ, మెయిన్ టీచర్లు బి అరుణ, లక్ష్మి పార్వతి, సీత, కె వసంత, భద్రకాళి, తార తదితరులు ఉన్నారు.

ప్రజా పోరాటాలే లక్ష్యంగా ఉద్యమించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలను సమీకరించి పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మంగపతిరావు భవనంలో ఎస్‌కె మౌలానా అధ్యక్షతన గురు వారం నిర్వహించిన గార్ల పట్టణ ఒకటవశాఖ మహాసభలో శ్రీనివాస్ మాట్లా డారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజుకు రోజుకు పెరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిత్యావసర వస్తు వుల ధరలను అదుపు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాలకు నోటిఫికేషన్‌లు, రుణమాఫీ, మహిళలలకు రూ.2500, తదితర హామీలు ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పట్టణ 1వశాఖ కార్యదర్శిగా కుంట రామకృష్ణ



గార్ల పట్టణ 1వశాఖ కార్యదర్శిగా కుంట రామకృష్ణను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సీపీఐ (ఎం) పిలుపు మేరకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ మహాసభలో మండల నాయకులు అలవాల సత్యవతి, అంబటి వీరాస్వామి, ఎ రామకృష్ణ, ఎస్ నాగరాజు, పూర్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

'రచన'కు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాకూబ్

నవతెలంగాణ-తొర్రూరు

ఇటీవల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సతీమణి వీరబోయిన రచనకు ఉద్యోగం ఇచ్చి ఆ దుకోవాలని సీపీఐ(ఎం) తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ కోరా రు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రచనతో కలిసి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఎఫ్ఏ రమేష్ మృతి చెందిన మరుసటి రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి కలిసి రచనకు భర్త పోస్టు (కంటాయపాలెం ఫీల్డ్ అసిస్టెంట్) ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి ఉన్నతాధికారులకు తెలియ జేసి ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ ఐ(ఎం) జిల్లా కమిటీ మెంబర్ బొల్లం అశోక్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు మర్క సాంబయ్య, నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, నరెడ్ల జితేందర్‌రెడ్డి, తిమ్మిడి రవి, జమ్ముల శ్రీనివాస్, కుటుంబ సభ్యులు కుమారస్వామి, సోమన్న, శ్రీపాల్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ గ్రామ కమిటీల్లో న్యాయం చేయాలి

ఎంపీడీఓకు బీఆర్ఎస్ వినతిపత్రం



నవతెలంగాణ-గూడూరు

ఇందిరమ్మ కమిటీలలో పేదలకు న్యాయం చేయాలని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. పార్టీలకతీతంగా పేదలందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కమిటీలు వేసి పేద ప్రజలకు మోసం చేసేందుకు కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ కార్యకర్తలకు, అధికారులకు సంబంధం లేకుండా చూ డాలని కోరారు. అధికారుల సమీక్షంలో వేసిన కమిటీలనే పరిగణలోకి తీసు కోవాలని, లేదంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్, మండల మాజీ కోఆప్షన్ ఎండీ రహీంపాష, మండల సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఎర్ర రమేష్, గాదవెంకటరెడ్డి, సీనియర్ నాయకులు సంపంగి రాములు, రాము లు, టౌన్ యూత్ అధ్యక్షులు అశోక్ యాదవ్, గూడూరు టౌన్. ఉపా ధ్యక్షులు కుమార్, బాలు, అనిల్, వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ చైర్మన్‌గా వార్డ్ కౌన్సిలర్‌ను నియమించాలి'



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ ఎంపిక కమిటీల ఏర్పా టులో నిబంధన ప్రకారం కమిటీకి చైర్మన్‌గా వార్డ్ కౌన్సిలర్ నియమించాలని, వార్డ్ కౌన్సిలర్లు సూచించిన సభ్యులనే కమిటీ సభ్యులుగా నియమించాలని మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న కోరారు. గురువారం మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లతో కలిసి మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ అందరి ఆమోదయోగ్యంతో ఇందిర మ్మ కమిటీల ఏర్పాటుకు సహకరిస్తామని హామీనిచ్చినట్టు చెప్పారు. కార్యక్రమంలోమున్సిపల్ వార్డు కౌన్సిలర్లు చిట్యాల జనార్ధన్, ఎండీ సలీం మార్నేని శ్రీదేవి, గద్దె నీరజ, దాసరి హర్షిక, బత్తుల సరస్వతి, ఎండీ ఫరీదా గోగుల అనురాధ, వట్టం జ్యోష్న, కర్పూరపు పద్మ, దవలాగర్ స్వామి, ఉమ, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు వ్యతిరేకంగా ధర్నా

నవతెలంగాణ-బయ్యారం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు కాంగ్రెస్ పార్టీ కమిటీలుగా నిర్మాణం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మైదాన మండల కార్యదర్శి, ఏఐకేఎంఎస్ మండల అధ్య క్షులు రామగిరి బిక్షం, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లా డారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్‌లలో కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు ఆ ఇండ్లను అమ్ముకొని అర్హులైన వారికి అందకుండా ఇష్టాను సారంగా వ్యవహరించారన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవ హరిస్తుందని ఆరోపించారు. గ్రామ సభల ద్వారా కమిటీల ఎన్నిక కాకుండా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఎన్నుకోవడం సిగ్గుచేటని ఆరోపిం చారు. కలెక్టర్, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కమిటీలను రద్దు చేసి ప్రజాస్వామికంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి అర్హులైన వారం దరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే భవిష్యత్తు కార్య చరణకు దిగుతామని హెచ్చరించారు. నేతకాని రాకేష్, తిరుమలేష్, లింగమల్లు, భూషణ్ రావు, పొన్నం రమేష్, మంగీలాల్, మ హేష్, భగవాన్, హనుమ, యుగంధర్, వీరబోయిన ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, జెడ్పీ సీఈవో పురుషోత్తం, డీడీ గ్రౌండ్ వాటర్ విసురేష్, డీఎఫ్ఓ వీరన్న, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మదన్ గోపాల్, బాలక ష?, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి : యూటీఎఫ్

మళ్లీ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించుకోవాలి

నవతెలంగాణ మహబూబాబాద్

ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్ డీఏలు ప్రకటించా లని ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కరిం చడంలో, విద్యారంగ అభివృద్ధిలో నల్లగొండ, ఖమ్మం వరం గల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఎంతో ఉందని, మరోసారి నర్సిరెడ్డిన ఎమ్మెల్సీగా గెలిపించుకోవా లని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఓటు నమోదు, ప్రచార కార్యక్రమాలలో భాగంగా గురుకులాలు, కళాశాలలు, పలు ఉన్నత పాఠశాలలో ప్రచారకార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఉపాధ్యా యుల పీఎఫ్, టీఎస్ జీఎల్ఇ, సరేండర్ లీవ్స్‌కు సంబం ధించిన పెండింగ్ బిల్స్ చెల్లించాలని కోరారు. నగదు రహిత ఉచిత కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని, సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. రెగ్యులర్ ఎంఈఓలు, డిప్యూటీ ఎంఈఓలను ప్రమోషన్స్ ద్వారా నియమించాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపా ధ్యాయులుగా గుర్తిస్తూ వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. రెండవ విడతలో ఎంపికైన వారి సర్వీస్‌ను నోషనల్‌గా కలపాలని, కారుణ్యనియామకాలు చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయ, సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలని అన్నారు. కేర్ టేకర్ల ను నియమించాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందన్నారు. నవంబర్ 6వరకు నల్లగొండ, ఖమ్మం, వరంగల్ కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఉంటుందని. అదే నెల 23న తుది జాబితా ప్రకటిస్తారని చెప్పారు. ఏమైనా అ భ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వరకు తెలియజేయాలని, పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేస్తారని తెలి పారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరలో గాని, ఫిబ్రవరి



మొదటి వారంలో గానీ ఉండే అవకాశం ఉందన్నారు. యూ టీఎఫ్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి యాఖుబ్ , కార్యదర్శి నందిగామ జనార్ధన చారి మండలాల అధ్యక్ష, ప్రధాన గోవర్ధన్, ప్రభాకర్, సం జీవ, శ్రీనివాస్, సభ్యులు శ్రీనివాసరావు, యాకయ్య , నాగ రాజు, మంగు, దేవ్లా, తదితరులు పాల్గొన్నా

గుడుంబా స్థావారాలపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో గురువారం తెల్లవారుజామున నుండి జిల్లా పోలీస్ యంత్రాంగం గుడుంబా స్థావారలపై దాడులు నిర్వహించారు. గ్రామస్థులకు గుడుంబా వల్ల జరిగే నష్టాలతోపాటు కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్ ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు, లైంగికదాడులు, కఠిన శిక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ మాట్లాడారు. జిలావ్యాప్తంగా మొత్తం 338 లీటర్ల నాటు సారా, 5840 లీటర్ల బెల్లం, చెక్కర పానకాన్ని ధ్వంసం చేసి, 610 కేజీలు నల్ల బెల్లం స్వాధీనం చేసుకుని 33 కేసులు నమోదు చేసి నట్టు తెలిపారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు సిబ్బంది మొత్తం 155 మంది పాల్గొన్నట్టు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గుడుంబా స్థావరాలపై అలుపెరగని యుద్ధం ప్రకటించామని, ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేస్తే బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బయ్యారం : గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి గుడుంబా సామాగ్రిని ధ్వంసం చేసి, కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై తిరుపతి



తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడుంబా ని ర్మూలన కోసం గురువారం మండలంలోని రామచం ద్రపురం గ్రామంలో సోదాలు చేశారు. సూరబోయిన సావిత్రి, పెంకు తండాలో భూక్యా కోమటిల వద్ద నాటు సారా, బెల్లం పానకం లభించిందని, వీరి వద్ద నుండి సుమారు 50 లీటర్ల సారా, 200 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మరిపెడ : మరిపెడ మండలంలోని గాలివారి గూడెం గ్రామ శివారు లోని టిలావత్ తండాలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మరి పెడ, ఎస్సైలు సతీష్, సంతోష్ ఆధ్వర్యంలో తండా7 లలో గురువారం గుడుంబా స్థావరాలపై దాడులు





చేశారు. 300 లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసి, 20 లీటర్ల గుడుంబా సీజ్ చేసి నలుగురిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై సతీష్ తెలిపారు. గుడుంబా తయారీదారులను బైండోవర్ చేస్తామన్నారు. ఈ దాడుల్లో పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



మంచినీటి సరఫరా బాధ్యత సహాయకులదే

మిషన్ భగీరథ ఎస్ఈ సురేందర్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

గ్రామాలలో సమయానికి అనుగుణంగా మంచినీటిని సరఫరా చేసే బాధ్యత సహాయకులదే అని మిషన్ భగీరథ ఎస్ఈ ఎ.సురేందర్ అన్నారు. గురువారం తొర్రూరు,పెద్దవంగర మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన మంచినీరు సక్రమంగా అందిం చేందుకు గ్రామానికి మంచినీటి సహాయకులను నియమిస్తుందని చెప్పారు. తొర్రూరులో మంచినీటి సహాయకునికి నాలుగు రోజులపాటు చేతిపంపుల నిర్వహణ, నల్లాల లీకేజీలు, బోర్లు, బావులలో ఉన్న మోటర్లు, స్టార్టర్లు, వైర్లు, ఫీజులపై శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఎంపిక చేసి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈలు పి వెంకటేశ్వరరెడ్డి, యాకుబ్ పాషా, నిశాంక్, మంచి నీటి సహాయకుల జిల్లా శిక్షకుడు ఎండీ అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జమ్ముల కృష్ణారెడ్డి 31వ వర్ధంతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్ముల కృష్ణారెడ్డి 31వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువా రం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని జమ్ముల కష్ణారెడ్డి విగ్రహానికి కృష్ణారెడ్డి సతీమణి జ మ్ముల హేమలతరెడ్డి , గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కా ర్యదర్శి వాంకుడోత్ కొమ్మలునాయక్, జిల్లా యూత్



వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా సహకార దర్శి అర్రెమ్ వీరస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బొల్లెపల్లి గ్రామ అధ్యక్షుడు మల్లు, సీనియర్ నాయకులు శంకర్, శీను, మండల సీనియర్ నాయకులు రమేష్, మండల టౌన్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు గూడూరు మండల కార్యదర్శి శీను, తదితరులు పాల్గొన్నారు

బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

జమ్ముల కష్ణారెడ్డి 31వ వర్ధంతిని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జమ్ముల కష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశ యాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. మం డల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి, హెచ్ శివ, మూడు మహేష్, వాంకుడోత్ చందులాల్, దారావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి...

ఉద్యోగం పొందిన సింధుజకు ఉపాధ్యాయుల సన్మానం



నవతెలంగాణ-కొత్తగూడ

ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంతం పుట్టలభూపతి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి, నిరుపేద సోలం సింధుజ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. విధుల్లో చేరినందుకు మండల కేంద్రంలోని స్పోర్ట్స్ పాఠశాలలో ఆమెను సన్మానించారు. ప్రో త్సహించిన ఉపాధ్యాయులు వాసం వీరాస్వామికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సారయ్య, ఉపాధ్యాయులు శ్రీ సుబ్బారావు, కొమ్మాలు యస్ఒ, శ్రీనివాసులు టి సరస్వతి, విజయలక్ష్మి, దేవేందర్, రాజేందర్ విజయ, విద్యార్థులు పాల్గొన్నారు.

సుమోటోగా కేసు నమోదు చేయాలి : మున్నూరుకాపులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మున్నూరుకాపుల అస్థిత్వంపై తీన్మార్ తల్వార్ టివి అనే పేరుతో ఉన్న యూట్యూబ్ ఛానల్‌లో కొప్పు రాములు తాత వేషంలో ఉండి పరుష పదజాలంతో, మనోభావాలు దెబ్బతినేలా వాఖ్యలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసు కోవాలని మున్నూరుకాపు జిల్లా సంఘం ఆధ్వర్యంలో గు రువారం స్థానిక పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మున్నూ రుకాపులు వలసవాదులని, మోసగాళ్లని దూషిస్తూ యూ ట్యూబ్‌లో అప్ లోడ్ చేసిన వీడియో ద్వారా మాట్లాడిన ని ర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మున్నూరు కాపుల ఐకమత్యాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. జనాభా దామాష పద్ధతిలో తమ రిజర్వేషన్లను సాధించే దిశలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేసే వారికి తగిన బుద్ధి చెబుతామని అ న్నారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నా వదిలే ప్రసక్తే



లేదని, కఠినంగా శిక్షించకుంటే బిసిలంతా ఒకే గొంతుకై నిన దిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మద్దెల రమేష్, జిల్లా యువజన అధ్యక్షులు పిట్టల శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి కేదాసు సుధాకర్, మం డల కార్యదర్శి రావిశెట్టి చంద్రశేఖర్ ,జిల్లా నాయకులు మార్నేనేని కిరణ్‌కుమార్, మాందాటి శ్రీనివాస్, ఆవుల సతీష్, రామరాజు ఉపేందర్, చాపల వెంకన్న, రామరాజు ప్రవీణ్, పిట్టల శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONN ECTION WITH THE DISPUTANT
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: NALGONDA.
Arbitration claim petition No. MNL/NLG/339/2024

Between:
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
Represented by its Foreman cum Managing Director Smt. A. Sulochana ....DISPUTANT

AND

1. Smt. P. Sandhya, D/o.Narsi Reddy age: 52 years, Occ: Sandhya Narsing Home, Vidya Nagar, Bhongr, Yadadri - Bhongir Dist. Cell No. 9848353566.
2.Smt.E.Lalitha,D/o.Ramchandraiah,age: 47years, Occ:MPHA(F),PHC, Mulkanur, Garla Malndal, Mahaboob abad Dist. Cell No. 9866927594.
3. Sri. B. Ganesh, S/o. Chitti Babu,, age: 44 years, Occ: Head Constable, Employee No.1874, TSSPF, Secre tariate, Hyderabad. Cell No. 949430 7577.
4. Sri.G.Srihari,S/o. Dhanaiah,age: 47 years, Occ: Ashwini Lab, Manasa Hospital, Meena Nagar, Bhongir, Yadadri - Bhongir Dist. Cell No. 8866023097.
5. Sri. B. Pooma Chander, S/o. Raja iah, age: 49 years, Occ: BRR Commu nication,H.No.1-7-136, Station Road, Bhongir, Yadadri Bhongir Dist. Cell No. 9396743883.
6. Sri. M. Sathish, S/o. Yadagiri, age 49 years, Occ Medical Shop, C/o. Sandhya Hospital, Vidya Nagar, Bhongir Yadadri-Bhongir Dist.Cell No.9396743488.

....OPPONENTS

Whereas the above named disputant filed the dispute against all the opponents for nonpayment of sub scription U/S 32 of Chit Fund Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar of Chit / Arbitrator Nalgonda in person or by pleader duly on 30-10-2024 at 11:00 AM, at District Registrar Office, Municipal Complex, Nalgonda as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// By order of the
Dy.Registrar of Chits//
//Arbitrator,Nalgonda Town & Dist//

రాష్ట్ర ఖజానాశాఖ అధికారుల పూజలు



నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఖజానా, అకౌంట్స్‌శాఖ హైదరాబాద్‌కు చెందిన అధికా రులు గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. తెలంగాణ రాష్ట్ర ఖజానా, అకౌంట్స్‌శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ నాగరాజు, జిల్లా ఖజానా అధికారి వి సత్యనారాయణ, సబ్ ట్రెజరీ అధికారులు జయకృష్ణ, ఎస్‌కె షబ్బీర్ పాషా, సిబ్బంది జి సుందర్, బి రూపేష్, పంచాయతీ అధికారులు కిషన్ నాయక్, కిషోర్‌కుమార్, మహేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రూ.లక్ష50వేలు విలువైన బంగారు హారం అందజేత

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రానికి చెందిన దాత పరుచూరి కుటుంబరావు- లక్ష్మి దం పతులు మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి మూల విరాట్‌కు సుమారు లక్షన్నర రూపాయలు విలువ చేసే బంగారు హారాన్ని గురువారం అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ మేరకు బంగారు హారాన్ని ఆలయ పూజారులకు అందించి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబరావు దంపతులను పలువురు అభినందించారు.



పాఠశాల అభివృద్ధికి కృషి

కిషన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్



నవతెలంగాణ-కురవి

కాంపల్లి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఎలక్ట్రిసిటీ, శానిటేషన్, తాగునీటి వసతులకు రూ.3లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు కిషన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ అన్నారు. ముందుగా పాఠశాల తరగతి గదులలో విద్యార్థుల సౌకర్యార్థం 15 ఫ్యాన్లు అందించారు. సిరోల్ మండల కేంద్రంలోని ఏకలవ్య గురుకుల నీటి సమస్యను తీర్చడం కోసం 2 లక్షల రూపాయలు అభివ ద్ధికి అందిస్తానని హామీ ఇచ్చారు. రెండేళ్లుగా విద్యార్థులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడడంతో పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కిసాన్ పరివార్ సంస్థకు లేఖ రాశారు. స్పందించిన కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ తక్షణ సహాయం కింద సంబంధిత చెక్కు అందిస్తానని హామీ ఇచ్చారు. 600 మంది విద్యార్థులకు శాశ్వత పరిష్కారం చూపి, భవిష్యత్తురాల పిల్లలకు అండగా నిలిచిన డాక్టర్ వివేక్ ను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిషన్ పరివార్ మండలాల ఇన్చార్జిలు గుగులోతు బీమానాయక్, డివై గిరి, గుగులోత్ శివ వర్మ నాయక్ వెంకటేశ్వర్లు, గణేష్, వెడెల్లి వెంకన్న, బానోత్ విష్ణు నాయక్, గుగులోతు మం గీలాల్ నాయక్, తేజావత్ రామ్మూర్తి, బానోత్ రాందాస్ నాయక్, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఏనుమాములలో వాల్మీకి జయంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఏనుమాముల గ్రామంలో గురువారం వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వాల్మీకి బోయ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెనుకుల సాంబశివరాజు వాల్మీకి చిత్రపటానికి పూల మాలలువేసి, జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సాంబశివరాజు మాట్లాడుతూ 50వ దశకంలో జ్ఞానిగా మారి 24వేల పద్యాలతో రామాయణం రచించాడని అన్నారు. వాల్మీకి జయంతి ఉత్సవాలను మూడ్రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ప్రతినిధులు నిగ్గుల ఐలయ్య, పెనుకుల సదానందం, పెనుకుల కుమారస్వామి, పెనుకుల రాజు, రమేష్, రామచంద్రం, సాంబయ్య, మల్లయ్య, మొగిలి, అనిల్, రవిచంద్ర ప్రసాద్, శ్రావణ్, వినయ్, కిరణ్, చందు, క్రాంతి, సందీప్ పాల్గొన్నారు.



చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

మండల కళా ఉత్సవ పోటీల కన్వీనర్ మనుపాటి పాపమ్మ

నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని మండల కళా ఉత్సవ కన్వీనర్ పాపమ్మ అన్నారు. మండల స్థాయి కళా ఉత్సవ పోటీలను గురువారం జల్లి హైస్కూల్‌లో నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. కళా ఉత్సవ పోటీల్లో వోకల్ మ్యూజిక్, డాన్స్, విజువల్ ఆర్ట్స్, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, ట్రేడిషనల్ స్టోరీ టెల్లింగ్ తదితర విభాగంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటీల కన్వీనర్ పాపమ్మ మాట్లాడుతూ ఇలాంటి పోటీల్లో విద్యార్థులను పాల్గొనేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థుల్లో సజనాత్మకశక్తితో పాటు, పోటీతత్వం పెరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఝల్లి హైస్కూల్ ఇంచార్జి హెడ్మాస్టర్ పుల్లూరి జగన్మోహన్, పాపయ్యపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తేజవత్ జయ, పోలేపల్లి రవి, అనుపమ, ఎర్ర రవీందర్, శశిధర్, సంతోష్‌కుమార్, భిక్షపతి, తేజస్విని, పల్లవి, స్వప్న, రోజా, మాధవి, సరిత, శైలజ, శ్రీనివాస్ ఎం.ఆర్.సి సిబ్బంది స్వప్న, అశోక్, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు, శిల్ప పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రావూరు గ్రామానికి చెందిన గొలుసుల దీనబంధు అనారోగ్యంతో బాధపడుతూ హనుమకొండలోని శ్రీచక్ర హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న క్రమంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి అతనికి మనోధైర్యం కల్పించారు. అతని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమారం మాజీ ఎంపీటీసీ మహమ్మద్‌అలీ, రావూరు గ్రామ పార్టీ అధ్యక్షులు ఆబర్ల రవి, గుగులోతు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు చందు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ ఆమడగాని రాజుయాదవ్ పరామర్శించి వారికి 50కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కరిమిళ్ల దుర్గారావు, పట్టాపురం ఎల్లగౌడ్, బిక్షపతి, పంతంగి వెంకన్న, జుట్టుకొండ నాగన్న, చందసాని అశోక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊరటం కాలనీకి చెందిన అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ కుర్రి రత్నకుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.



గురువారం ఆమె దశదినకర్మ సందర్భంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మండల అధ్యక్షు బొల్లు దేవేందర్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రత్నకుమారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థికసాయం, 50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రత్నకుమారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నరసింహులు, సీనియర్ నాయకులు చెర్ప నేతాజీ, కాంగ్రెస్ మహిళా నాయకురాలు గొంది సరిత, జాలిగా జంపన్న, పోషాలు, వీర మోహన్‌రావు, నరసింహులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

24, 25న మహా భోగ్‌గోర్ మళావో

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ జాటోతు రమేష్ నాయక్, గోర్ సేన, గోర్ శిక్వాడి ఆధ్వర్యంలో గురువారం గోర్ మళావో కరపత్ర ఆవిష్కరణ చేశారు. మహా భోగ్ గోర్ మళావో కార్యక్రమంలో నెక్కొండ మండ లంలోని గిరిజన తండా ల్లోని గోర్ బంజారా ప్రజలందరూ సంగారెడ్డి జిల్లాలో నవంబర్ 24,25 జరిగే మహా భోగ్ గోర్ మళావో కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోర్ శిక్వాడి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హట్యా నాయక్, ఉమ్మడి జిల్లా వచారి బోడ కిషన్ నాయక్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ కిషన్ నాయక్, మహిళ అధ్యక్షులు కమలాబాయి, నెక్కొండ మండల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు బాలాజీ నాయక్, వాగ్య నాయక్, వెంకట్రాం , రవి తదితరులు పాల్గొన్నారు.



చిత్ర లేఖన పోటీల్లో 'విజ్ఞాన భారతి' ప్రతిభ

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళా ఉత్సవ్-2024 చిత్రలేఖన పోటీల్లో నగరంలోని లేబర్ కాలనీకి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ గురువారం ఖిలావరంగల్ మండలం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చిత్రలేఖన పోటీలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి కందగట్ల వర్ధన్ అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించడంతో పాటు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి కందగట్ల వర్ధన్‌ను శశిధర్‌రెడ్డితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కొమరంభీం ఆశయాలను సాధించాలి



ములుగులో కొమరం భీం వర్ధంతి

నవతెలంగాణ-ములుగు

కొమరం భీమ్ ఆశయాలను కొనసాగిస్తామని ములుగు జిల్లా ఆదివాసి ఉద్యోగులు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో అక్టోబర్ 17గురువారం గోండు బెబ్బులి కొమరం భీమ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జల్‌జంగల్ జమీన్ అన్న కొమరం భీమ్ నినాదానికి వ్యతిరేకంగా ఏ నీటి ప్రాజెక్టు కట్టినా ఆదివాసీలు నిరాశ్రయులు అవడం జరుగుతూ వస్తుంది అని, ఆదివాసీల వ్యవసాయానికి మాత్రం ఇప్పటికీ వర్షాభావ పరిస్థితుల మీద ఆధారపడి మాత్రమే పంటలు పండిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రాంతాలలో అడవి మీద హక్కు ఆదివాసులకే ఉందని, కానీ ఆ హక్కులన్నీ తుంగలో తొక్కి న్యాయంగా రావాల్సిన పోడు పట్టాలను కూడా ఆదివాసీలకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హక్కులకై కొమరం భీమ్ పోరాటం నుండి స్ఫూర్తి పొంది ఆదివాసి వ్యతిరేక శక్తులపై పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లెం అప్పయ్య , విద్యుత్ శాఖ డీఈ పులుసం నాగేశ్వరరావు, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవి కాంత్, తుడుం దెబ్బ ములుగు మండల అధ్యక్షులు ఈక కుమారస్వామి, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోలం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు దబ్బగట్ల నారాయణ, ఈడబ్ల్యూఎస్ అధ్యక్షులు వజ్జ నర్సయ్య, కోశాధికారి అల్లెం భాస్కర్, ఆదివాసీ నాయక్‌పోడ్ పూజారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, తుడుం దెబ్బ జిల్లా నాయకులు లక్కీ అనిల్ కుమార్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హెట్కర్ సమ్మయ్య, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు పోరిక సునీల్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాల్తీయా సారయ్య, ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వజ్జ రాజు, పులుసం కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : ఆదివాసి పోరాట యోధుడు కొమురంభీం 84వర్ధంతి వేడుకలు మేడారంలోని ఆదివాసి మ్యూజియంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన మ్యూజియం అసిస్టెంట్ క్యూరేటర్ కుర్సం రవి మాట్లాడుతూ జల్... జంగిల్... జమీన్... అనే నినాదంతో కొమరం భీమ్ పోరాటం చేశారని అన్నారు. ఆదివాసి గిరిజన కుటుంబంలో పుట్టిన కొమరం భీమ్ ఆదివాసీలపై జరుగుతున్న దౌర్జన్యాలు వేధింపులపై పోరాటం చేశారన్నారు. నిజాం రాజ్యంపై తిరుగుబాటు చేసిన ఆదివాసి వీరుడు.. భీం. గెరిల్లా తరహాలో ఉద్యమంతో నిజాం రాజ్యంలో సంచలనం సష్టించిన పోరాట వీరుడు కొమరం భీమ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సందర్శకులు సుధీర్, అనిల్, స్వాతి, మ్యూజియం సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాపురం : ఆదివాసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొమరం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వెంకటాపురం మాజీ సర్పంచ్ జజ్జరి నారాయణమ్మ, గొంది రమాదేవి గార్లు కొబ్బరికాయ కొట్టి కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి ఐక్య వేదిక నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో గొంది రమాదేవి, ఇర్ప లక్ష్మి, ఆదివాసి పేరంటాలు, ఆదివాసి సంఘ నాయకులు పూనెం రామ్ చందర్, పూనెం సాయి, పర్శిక సతీష్, సోమరాజు, తాటి రాంబాబు, పూనెం ప్రతాప్, కంతి వెంకటకృష్ణ, తాటి లక్ష్మణ్, శంకర్, నరసింహారావు పాల్గొన్నారు.

ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాల నిర్మాణం

- సామాజిక ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి
- రైతు సంఘం ఆధ్వర్యంలో ఓంకార్ 16వ వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాలు నిర్మించాలని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు సోమ రామ్మూర్తి పిలుపునిచ్చారు. గురువారం తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని అబ్బనికుంటలో గల రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా సోమ రామూర్తి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఓంకార్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రామూర్తి మాట్లాడుతూ ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చురుకుగా పాల్గొని భూస్వాముల వ్యవసాయ భూములను, అటవీ భూములను వేలాది ఎకరాలను రైతు కూలీలకు పంచారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆ భూములను రైతుల నుండి లాక్కొని బడా పెట్టుబడిదారీ కంపెనీలకు అప్పజెప్పేలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓంకార్ ఆదివాసి హక్కుల కోసం, ఫారెస్ట్ భూములను సేద్యం చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఏజెన్సీ ఏరియాలలో రైతాంగాన్ని ఐక్యత పరుస్తూ, చట్టసభల్లో వీరి సమస్యను లేవనెత్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఊరటి అంశాల రెడ్డి జిల్లా కోశాధికారి సిరుల రవీందర్ నాయకులు అయిత నగేష్, మొకిడ పేరయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, గుండెకారి రాజేశ్వరరావు, లాడే మోహన్ రావు, సోమిడి సాంబయ్య, కత్తి సుధాకర్, బిక్షపతి, పైడి, కొమురయ్య, రవీందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఆర్‌ఎస్, ఇందిరమ్మ పథకాలను గిరిజనులకే అమలు చేయాలి

కలెక్టర్‌ను కోరిన ఏఎన్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి
కత్తిగూడెం సహకార సంఘంలో అవినీతిపై విచారణ చేపట్టాలి

నవతెలంగాణ-ములుగు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు భూస్వాములకు, దళారులకు కొమ్ము కాస్తున్నాయని ఏఎన్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి విమర్శించారు. బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌ని కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. కత్తిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాలకు అడ్డాగా మారిందని కలెక్టర్ కు వివరించారు. ఫర్టిలైజర్‌షాప్‌ల యజమానులు దళారులుగా మారి రైతుల దెగ్గర చౌక ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సహకార సంఘానికి విక్రయిస్తూ ఉన్నట్లు నర్సింహామూర్తి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సన్న చిన్న కారు గిరిజన గిరిజనేతర రైతులను నిలువున ముంచుతున్నారని తెలిపారు.రైతులను తమ భూముల్లో కూలీలను చేస్తూ అధిక వడ్డీలకు పెట్టుబడి పెట్టి అందినకాడికి దోచుకుంటున్నారు అని తెలియజేసారు. రైతులు కానీ వారి పేర్ల మీద ధాన్యాన్ని అమ్మి లక్షల రూపాయలు దళారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర నేరుగా దళారుల జాబుల్లోకి వెళ్లేలా చేసేది సహకార సంఘంలో పని చేసే అధికారులే అన్నారు. సన్న చిన్న కారు రైతులకు వ్యవసాయ రుణాలు ఇవ్వకుండా ఫర్టిలైజర్ యజమానులకు, దళారులకు కోట్ల రూపాయలు ఇస్తున్నారని అన్నారు. పేద గిరిజన గిరిజనేతర రైతులు దళారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు పెట్టుబడులు తెచ్చి, తక్కువ ధరకు అమ్ముకొని నిలువునా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ, ఎల్‌ఆర్‌ఎస్ పథకాలు షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే వర్తింప జేయాలనీ, గిరిజనేతరులకు నిలిపి వేయాలని కలెక్టర్ ని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలని, పెసా గ్రామసభల ద్వారానే లబ్ది దారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్‌కు వివరించినట్లు తెలిపారు. కత్తిగూడెం సహకార సంఘంలో జరిగిన కోట్ల రూపాయల అవినీతి బాగోతంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించి, అనుమతులు లేని ఎరువుల దుకాణాలను తక్షణమే రద్దు చేయాలని కలెక్టర్‌ని కోరినట్లు తెలిపారు.



బకాయిలు చెల్లించకుంటే చర్యలు

- భద్రాచలం ఆర్టీసీ డీఎం తిరుపతి
- షాపు నిర్వాహకులకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-వెంకటాపురం



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని అద్దె ప్రాతిపదికన వ్యాపారాలు కొనసాగించడానికి ఆర్టీసీ అధికారులు టెండర్లు నిర్వహించారు. టెండర్లు దక్కించుకున్న కొందరు నిర్వాహకులు కొన్ని నెలలుగా అద్దె చెల్లించక పోవడంతో నిర్వాహకులకు భద్రాచలం డీఎం తిరుపతి గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. అద్దె బకాయి చెల్లించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే కొన్ని నెలలుగా స్థలం నాదే అంటూ మండల కేంద్రానికి చెందిన వ్యక్తులు దుకాణ నిర్వాహకులకు హుకుం జారీ చేశారు. దీంతో కొంతమంది షాప్ నిర్వాహకులు ఆర్టీసీ వారికి పెద్ద చెల్లించకుండా ఉన్నారు. దీంతో ఆర్టీసీ అధికారులు స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టడంతో స్థలం నాదే అంటూ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు షాపు నిర్వాహకులకు తెలపడంతో ఆర్టీసీకి కాకుండా ఆ వ్యక్తులకే అద్దె చెల్లిస్తున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో అక్రమంగా అద్దె వసూలు చేసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు.

అయోమయంగా వ్యాపారులు..

టెండర్ల ద్వారా బస్టాండు ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని దక్కించుకొని కొన్ని ఏళ్లుగా అక్కడ వ్యాపారం చేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు వ్యాపారులు వారికే చెల్లిస్తుండటం, ఇటు ఆర్టీసీ అధికారులు అద్దె చెల్లించాలని హెచ్చరించడంతో ఆ స్థలాన్ని నమ్ముకుని వ్యాపారం చేసుకునే వ్యాపారులు అయోమయంలో పడ్డారు.

22, 23న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈ నెల 22, 23వ తేదీల్లో నగరంలోని పబ్లిక్ గార్డెన్ వద్ద గల టీటీడీ కళ్యాణ మండపంలో రాష్ట్రస్థాయి చదరంగా పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య వరంగల్‌లోని తన నివాసంలో చెస్ పోటీల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహణ కార్యదర్శి కన్నా మాట్లాడుతూ వరంగల్ జిల్లా చదరంగ సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 22, 23వ తేదీల్లో టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న అండర్ 15రాష్ట్రస్థాయి చెస్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు నవంబర్‌లో తమిళనాడులో జరిగే జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 20వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ : 90595 22986 గల నంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్ నాయకులు జన్ను రవి, శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా నార్లాపూర్ వాసి

పాలడుగు చంద్రశేఖర్‌కు ప్రముఖుల అభినందనలు

నవతెలంగాణ-తాడ్వాయి

ఆర్యవైశ్య మహాసభ ములుగు జిల్లా ప్రధాన కోశాధికారిగా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన పాలడుగు చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కోశాధికారి పాలడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికు సహకరించిన వారికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నార్లాపూర్‌కు చెందిన పాలడుగు చంద్రశేఖర్ ములుగు జిల్లా ప్రధాన కోశాధికారిగా ఎన్నిక కావడం పట్ల మండల ఆర్యవైశ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

పేద కుటుంబానికి వాట్సప్ గ్రూపు సభ్యుల సాయం

నవతెలంగాణ-నెక్కొండ



మండలంలోని దీక్షకుంట గ్రామంలో ముదుసు రామమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకు కుటుంబ సభ్యులు లేక పోవడంతో స్వ చ్ఛందంగా దీక్షకుంట గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యులు స్పందించి మృతురాలి బంధు వులకు రూ. 29, 300 ఆర్థికసాయం అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ములుగు ఎన్పీడీసీఎల్ ఏఈ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలో పత్తిపల్లి రోడ్డు, వివర్స్ కాలనీలలో నేడు శుక్రవారంఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3:00 వరకు పత్తిపల్లి రోడ్, వీవర్స్ కాలనీ, శ్రీనివాస కాలనీ, ప్రగతినగర్ ప్రాంతాలలో మరమ్మతుల కోసం విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని ములుగు ఎన్పిడిసిఎల్ ఏఇ కే వెంకట్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ ఆఫీస్ ప్రాంతంలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ మరమ్మత్తులకై విద్యుత్ సరఫరా పిలిపివేయడం జరుగుతుందన్నారు. ములుగు పట్టణ ప్రజలందరు ఇందుకు సహకరించగలరని ఏఈ తెలిపారు.

19న జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలు

డీఈఓ పాణిని

నవతెలంగాణ-ములుగు

జిల్లాస్థాయి కళా ఉత్సవ పోటీలు ఈనెల 19వ తేదీన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగు యందు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యా శాఖ అధికారి పాణిని గురువారం తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించబడిన 6అంశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారిని మండల విద్యా శాఖ అధికారులు ఒక్కో గైడ్ టీచర్ సహకారంతో జిల్లా స్థాయి పోటీలకు పంపించాలని తెలిపారు. పోటీలకు సంబంధించిన అంశాలలో వారికి సంబంధించిన సంసిద్ధత సామగ్రిని విద్యార్థులు వెంట తెచ్చుకోవాలని డీఈవో సూచించారు. మండల స్థాయి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు తమ గైడ్ టీచర్ సహాయంతో రిపోర్టు చేయాలన్నారు. విజేతలైన విద్యార్థులను నవంబరులో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు.



కళా ఉత్సవ్ పోటీల నిర్వహణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో గురువారం పర్వతగిరి మండల స్థాయిలో కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాటికలు, వాయిద్య పరిక రాలు, నత్యాలు, చిత్ర లేఖనం, నాటికలు గాత్ర సంగీతం, కథలు అనే ఆరు అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలను బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాల, వరంగల్‌లో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కళలను ప్రదర్శించారని, జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శన చేసి జిల్లాస్థాయిలో ప్రతిభ చూపాలని కోరారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు అధ్యక్షత వహించారు. కొంకపాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, కోఆర్డినేటర్‌లుగా, డాక్టర్ ఎం భాస్కర్, జయరాజు న్యాయ నిర్ణయతలుగా శాంతికిరణ్, తిరుమల, రాధాకష్ణకుమారి, సుభాషిణి, లలితాదేవి, శీను పాల్గొన్నారు.



'అనిల్'ను కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ములుగు ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో స్టేట్ మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఇరవర్తి అనిల్‌ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాగుల అశోక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, జిల్లా, మండల పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొని ములుగు జిల్లా పర్యటనకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కొమురం భీం వర్ధంతి



నవతెలంగాణ-పర్వతగిరి

గిరిజనుల హక్కుల కోసం జల్ జంగిల్ జమీన్ అని నినదించి గిరిజనుల విముక్తి కోసం నాటి నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా గెరిల్లా యుద్ధం సాగించిన ఉద్యమ ధవతార కొమురం భీమ్ అని అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు అన్నారు. కొమురం భీమ్ వర్ధంతి సందర్భంగా హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ వద్దగల దామోదరం సంజీవయ్య సంక్షేమ భవనం పక్కన ఉన్న మ్యూజియంలో ఆదివాసి కొమురం భీం వర్ధంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమురం భీమ్ చేసిన పోరాటం వలన ఆదివాసీలకు గాని, అణగారిన వర్గాల వారికి గాని నేడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయంటే అది కొమురం భీమ్ చేసిన త్యాగమని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాల వారు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన దబ్బేట ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం దశదిన కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దబ్బేట నరసయ్య, మాసాని యాకూబ్, చింత నెక్కొండ గ్రామ మాజీ ఎంపీటీసీ దబ్బేట యాలాద్రి, జన్ను యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



బీసీ ప్రజా సంఘం మండల అధ్యక్షుడిగా వేల్పుల అనిల్

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ బిసి ప్రజా సంఘం మండల అధ్యక్షులుగా వేల్పుల అనిల్ యాదవ్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ గురువారం నియామక పత్రం అందజేశారు.వరంగల్ జిల్లా అధ్యక్షులు దయ్యాలా ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షులు నాయిని భరత్ హాజరయ్యారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వేల్పుల అనిల్‌యాదవ్‌ను మండల తెలంగాణ బిసి ప్రజా సంఘం అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా వేల్పుల అనిల్‌యాదవ్ మాట్లాడుతూ...నా పై నమ్మకం ఉంచి మండల అధ్యక్షులుగా నియమించినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య, రాష్ట్ర సెక్రటరీ వాసం సురేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చిత్తారీ రజిత, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవ, జిల్లా మహిళా కార్యదర్శి శ్రీలత, సిటీ అధ్యక్షులు సాంబయ్య, బిసి నాయకులు మాడిశెట్టి చంధు,తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీంను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కొమురం భీంను స్ఫూర్తిగా తీసుకోవాలని ఐటీడీఏ పీఓ చిత్రామిశ్రా అన్నారు. కొమురం భీం వర్ధంతి సందర్భంగా గురువారం ఐటీడీఏ కార్యాలయంలోని భీమ్ విగ్రహానికి పీఓ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతం పీఓ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి కోసం ఐటీడీఏ నిరంతరం పని చేస్తోందన్నారు.

పురాతన ఆలయాలను ఉపయోగంలోనికి తీసుకురావాలి

జాకారంలోని శివాలయం పరిశీలన

నవతెలంగాణ-ములుగు



పురాతన శివాలయాన్ని ఉపయోగంలోనికి తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం జాకారంలోని శివాలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయం చుట్టు పక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం స్థల హద్దులను గుర్తించి పూర్తి వివరాలను సమర్పించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. గుడిని అభివృద్ధి చేసేందుకు పురవస్తు శాఖ అధికారులు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు.

గ్రామసభలోనే ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి



ఇందిరమ్మ కమిటీలను గ్రామ సభల్లోనే ఎంపిక చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం తహసీల్దార్ టి వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల్లో ప్రజల సమక్షంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఇందిరమ్మ కమిటీల్లో కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని మాత్రమే ప్రతిపాదిస్తున్నారని, నిబంధనలను పట్టించుకోవడం లేదని, ప్రస్తుతం వేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీలు వేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీపీకమల పంతులు, రైతు బంధు మండల మాజీ కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతీసోమేశ్వరరావు, మాజీ ఎంపీటీసీలు మాడుగుల రాజు, మోహన్‌రావు, మల్లయ్య, ఎస్కే షబ్బీర్ అలీ, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలిలో రాస్తారోకో చేపట్టారు. ఆర్డీవోకు వినతిపత్రం అందజేసి అజయ్ మాట్లాడుతూ విద్యా రంగ సంస్థలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, మూడేండ్లుగా ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాలు బకాయిలను చెల్లించక పోయేసరికి కళాశాల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ గురుకుల హాస్టళ్లకు శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు పదినెలల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ నాయకులు సందీప్, విజయ్, సుష్మంత్, బాలకృష్ణ, ఉష, లావణ్య, కావ్య, దిలీప్, శివాజీ, వివేక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కల్లెడ ఆర్‌డీఎఫ్‌లో వృత్తి విద్యా కోర్సులు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడ వనిత అచ్చుత పాయ్ విద్యాలయ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభమైయ్యాయి. ఎంఎల్‌టి, ఎంపీహెచ్ డబ్ల్యూ (ఎఫ్) విద్యార్థులు ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో (శిక్షణ) భాగంగా గురువారం మండలంలోని దౌలత్‌నగర్, అన్నారం షరీఫ్, పెద్దతండా, రావూరు గ్రామాలలో సందర్శించారు. ఈ ఫీల్డ్ వర్కులో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు వారి ఆరోగ్య సమస్యలు విని వారికీ సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్‌రాజ్ పాల్గొని పిల్లలకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ జనార్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఏ రాజు, ఒకేషనల్ అధ్యాపకులు ఎండీ గుంశావళి , హైమావతి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-పర్వతగిరి

ఇటీవల నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులు గురువారం విధుల్లో చేరినట్లు పర్వతగిరి ఎంఈవో గాయపు లింగారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలానికి 15మంది నూతన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎంపిక చేయబడ్డారని, అందులో 14మంది విధుల్లో చేరినట్లు తెలిపారు. నూతన ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది శిల్ప, జయరాజ్, సీఆర్పీలు పాల్గొన్నారు.

సీతారామాలయంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని సీతారామాంజనేయ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం సంకటహరలక్ష్మీ గణపతి విగ్రహాన్ని పున ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతి హోమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సామల సదానందం, రామవెంకట నారా యణ, బొట్ల సుధాకర్, దాసరి రాజేష్, కూచన రవీందర్, నరసింహ, అర్చకులు శ్రీకాంతచారి, మదనాచార్యులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కాశిబుగ్గలోని అతి పురాతన రంగనాథ స్వామి దేవాలయంలో సూర్య కిరణాలు పడిన సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగరి రవి, చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తానా, సమ్మక్క, కమిటీ సభ్యులు శ్రీనివాస్, కవిత, ప్రకాష్‌రెడ్డి, ప్రసాద్, ఆలయ అర్చకులు కష్ణమాచార్యులు, భాస్కర్ పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

పది మంది నూతన ఉపాధ్యాయులుగా గురువారం మండలంలోని వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరారు. మండల విద్యాధికారి గొంది దివాకర్ ఆధ్వర్యంలో విధుల్లో చేరినట్లు నూతన ఉపాధ్యాయులు తెలిపారు. వీరిలో ఎస్‌జిటి 5, తెలుగు పండిట్ 2, హిందీ పండిట్ 1, స్పెషల్ ఎడ్యుకేటర్ 1, ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్ సోషల్ 1లు ఉన్నారు. నూతనంగా విధుల్లో చేరిన వారికి విద్యార్థులు స్వాగతం పలుకుగా ఉపాధ్యాయ బృందం అభినందించారు.



అధైర్య పడకండి అందరికీ న్యాయం చేస్తా

ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇందిరమ్మ కమిటీలలో సభ్యత్వం స్థానం లభించలేదని కార్యకర్తలు అధైర్య పడవ వద్దని అందరికీ న్యా యం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కమిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంచి వివిధ గ్రామాల్లో తీవ్ర నిరసన ఎదురవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రకటనలో హామీ ఇచ్చారు. పేదల పక్షపాతి ఇందిరమ్మ పథకం పేరుతో చేప ట్టిన గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతం చేయడానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి గ్రామంలో ఎంతో మంది కార్యకర్తలు కష్టపడి పని చేశారని అన్నారు. వారందరికీ ఇందిరమ్మ కమిటీలో స్థానం ఇవ్వడం సాధ్యం కావడం లేదని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పదవులు వస్తాయని తెలిపారు. అందరికీ సముచిత న్యాయం కల్పిస్తారని అన్నారు ఇందిరమ్మ కమిటీ స్థానం దక్కలేదని ఎవరు మనస్థాపానికి గురికా వద్దు అని మీ అందరికీ అండగా నేనుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



నెల్లూరి సత్తయ్యకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని నివాళి

నవతెలంగాణ-కురవి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్ రావు తండ్రి సత్తామయ్య దశదిన కర్మలకు హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఘననివాళి అర్పించారు. బలపాల గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు నెల్లూరి సత్తేమయ్య (76)అస్వస్తతో గత వారం మరణించగా గురువారం జరిగిన దశదిన కర్మలకు కూనంనేని సా%శీ%భశివ రావు హాజరై, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటి%శీ%చి, భార్య లక్ష్మి,కుమారుడు నాగేశ్వరావు, కుమార్తె ప్రమీల, కుటుంబ సభ్యులను ఓదార్చి, సానుభూతి తెలియజేశారు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి హేమంతరావు ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ముండ్ల రమేష్, సిపిఎం మండల కార్యదర్శి మల్లేడి కోటయ్య, పిట్టల వెంకన్న. నామ సైదులు రవి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అక్రమంగా గంజాయి తరలింపు

ఇద్దరిపై కేసు : ఎస్సై సందీప్‌కుమార్

నవతెలంగాణ-రేగొండ

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై ఎన్. సందీప్ కుమార్ తెలిపారు. గురువారం విశ్వాసనీయ సమాచారం మేరకు మండలంలోని మూల కొత్తపల్లి వద్ద రేగొండ ఎస్సై సందీప్ కుమార్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా టీజీ జీరో 8 బి 9265 గల హెూండా బ్లాక్ యాక్టీవ స్కూటీ తనిఖీ చేయగా గంజాయి దొరికింది. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా కనకం రమేష్, ముష్క రవితేజలను అదుపులోకి తీసుకొని విచారించగా,300 గ్రాముల ఎండు గంజాయిని ఆంధ్ర ప్రదేశ్‌లోని సీలేరు నుండి రూ. 3,500కు కొనుగోలు చేసి, హనమకొండలో విక్రయించాలని నిందితులు ఒప్పుకున్నారు అని ఎస్సై తెలిపారు. దీంతో రేగొండ ఎస్సై సందీప్ కుమార్ ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్లు, స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.



చిన్న కాళేశ్వరం సర్వే పనులు అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ - మల్హర్ రావు/కాటారం

చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా కాటారం మండలంలోని ప్రతాపగిరి చెరువు వద్ద కొనసాగుతున్న సర్వే పనులను బుధవారం గ్రామ రైతులు అడ్డుకున్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ భాగంగా చెరువుల్లో నీరు నింపడం కోసం అనుసంధానమైన కాల్వల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రైతుల భూముల్లో సర్వే మొదలుపెట్టారు. సమాచారం తెలుసుకున్న రైతులు సర్వే నిలిపివేయాలని అధికారుల ఎదుట నిరసన తెలిపారు. కాల్వలు తీయడం ద్వారా చిన్న, సన్న కారు రైతులు భూములు కోల్పోయి ఉపాధి కష్టమవుతుందన్నారు. ప్రాజెక్ట్ ద్వారా నీరు అందిస్తే రెండు పంటలు సాగు చేసుకుంటామని కానీ అనుసంధాన కాల్వలు తీస్తే తీవ్రంగా నష్టపోతామని అధికారులకు విన్నవించారు. పనులు అడ్డుకున్న వారిలో రైతులు రాజబాబు, రమేశ్, మాధవ్, కిష్టయ్య పర్వతాలు, పోచయ్య, లింగయ్య, సమ్మయ్య ఉన్నారు.

నిజాంను వణికించిన అక్షర వీరుడు షోయబుల్లాఖాన్

టీయూడబ్ల్యూజే(ఐజేయూ)

నవతెలంగాణ-గార్ల :

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయోగించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికించిన అక్షర వీరుడు షోయబుల్లా ఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా నాయకులు షేక్ బుడాన్ అన్నారు. షోయబుల్లాఖాన్ జయంతిని స్దానిక అమరవీరుల స్తూపం వద్ద గురువారం ఐజేయూ మండల అధ్యక్షుడు నేలం శ్రీనివాస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను త ణప్రాయంగా వదలిన ధీరుడు, పాత్రికేయ వత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు, తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు షోయబుల్లాఖాన్ అని కొనియాడారు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు, నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు అని అన్నారు. అనంతరం స్దానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కార్యదర్శి రూపన్ శంకర్, జిల్లా,మండల నాయకులు రావూరి ప్రశాంత్,వజ్రం,జాన్ ఖాన్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.శ్రీనివాస్,జె.వెంకన్న,కె.కుమార్ గౌడ్,వి.రణధీర్,యువత తదితరులు ఉన్నారు.

మరిపెడ : కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ఇచ్చిన స్ఫూర్తి తో జర్నలిస్టులు ఉద్యమించాలని టీయూ డబ్ల్యూ జె (ఐ జేయు)మండల అధ్యక్షుడు సత్తార్ పాషా,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు రియాజ్ పాషాలు పిలుపునిచ్చారు.

తెలంగాణ మట్టిబిడ్డ, ప్రజల కోసం పనిచేసిన దేశభక్త జర్నలిస్టు షోయబుల్లాఖాన్ 104 వ జయంతి సందర్భంగా మరిపెడ పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ టీయూడబ్ల్యూజే,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళి అర్పించారు.ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా జర్నలిజానికి



అంకితమైన షోయబ్ ఉల్లాఖాన్ పోరాట పటిమ నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమన్నారు. నిజాం నావాబు ప్రజాకంటక పనులను వార్తల రూపంలో లోకానికి చాటిచెప్పిన షోయబ్ ఉల్లాఖాన్ తన ప్రాంత విముక్తి కోసం కంకణబద్ధుడై పనిచేశారన్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరంగం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్తర్ పాషా,మండల కార్యాదర్శి మచ్చ రాజేష్,సహాయ కార్యదర్శి పోతులగోవర్ధన్, బోడనాగేందర్, బొండ శ్రీను,వెంకన్న,సతీష్, సురేష పాల్గొన్నారు.

కొత్తగూడ : పత్రికా స్వేఛ్ఛ, ప్రజాస్వామిక విలువలు కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన అక్షర యోధుడు షోయబుల్లా ఖాన్ అని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల అధ్యక్షులు ఎస్. కె.సల్మాన్ అన్నారు. షోయబుల్లా ఖాన్ 104వ జయంతి పురస్కరించుకొని స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీయూపిఎస్ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి కొట్లాడిన గొప్ప వ్యక్తి షోయబుల్లా ఖాన్ అని ఆయన సేవలను కొనియాడారు. ఆయన జీవితాన్ని పాఠ్యాంశంగా బోధించాల్సిన



అవసరం ఉందన్నారు. సీనియర్ పాత్రికేయులు అడ్డగట్ల నరేందర్, ఐజేయూ జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరుశురాం,మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్,ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్,ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్‌పాల్గొన్నారు...

కురవి : షోయబుల్లాఖాన్ జయంతి సందర్భంగా ఐజెయు ఆధ్వర్యంలో గురువారం కురవి మండల కేంద్రంలోని బాస్కర పంక్షన్ హాల్ లో టియుడబ్ల్యూజె(ఐజెయు) కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్ అధ్యక్షతన షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె(ఐజెయు) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమల్ల సహదేవ్, టియుడబ్ల్యూజ (ఐజెయు)కురవి మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్ నాయక్, సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్, కురవి మండల సహాయ కార్యదర్శి ఎస్ డి ఖాజా, కార్యవర్గ సభ్యులు కొప్పుల శ్రీనివాస్, పెద్దబోయిన శ్రీశైలం యాదవ్, కమటం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గంధంపల్లి గ్రామంలో కొమరం భీమ్ 84వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివాసి కుల పెద్దలు వీసం రామ్మూర్తి, కుల పటేల్ వట్టం వెంకటేష్, మిస్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ..కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులను ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావూరి రామచంద్రయ్య, కారు పోతుల రామ్మూర్తి, బొమ్మగంటి రాంబాబు, చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం, మెస్సు రామయ్య, పోలయిన నాగేశ్వరరావు, కొట్టం వీరస్వామి, కుంజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో...

మండలంలోని కొత్తపేటలో కొమరం భీం విగ్రహం వద్ద 84 వ వర్ధంతి కార్యక్రమం ఆదివాసి కుల పెద్దలు వట్టం వెంకటేష్, మెస్సు బిక్షం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ ఇర్ప మమతరాజేష్ పాల్గొని మాట్లాడుతూ..కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్



నినాదంతో ఆదివాసిలను ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొటేం పుల్లయ్య, వర్స ప్రకాష్, ఇర్ప రామారావు, పర్శక రమ, చాట్ల సంపత్, వట్టం శ్రీనివాస్, వట్టం సాంబశివరావు, మెస్సు రాకేష్, ఇర్ప సాంబశివరావు, బొర్రా రాంబాబు, సూర?పాక వెంకటేష్, మెస్సు రవీందర్, మెస్సు వివేక్, పూనెం సంతోష్, వట్టం సంతోష్, మెస్సు పవన్ తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి జీవితం ఆదర్శనీయం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

సాధారణ వ్యక్తి స్థాయి నుంచి మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం అందరికీ అదర్శణీయమని జయశం కర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాల యంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పోలీసు అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించి, వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతంలో రచించి, భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి బోనాల కిషన్, రిజర్వు ఇన్స్పెక్టర్‌లు నగేష్,రత్నం, సీసీ ఫసియొద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.



సీతానగరం పాఠశాలలో దుస్తువుల పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానగరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఏకరూప దుస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ పంపిణీ చేశారు అనంతరం దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం పంపిణీ చేయడం సంతోషమని, అలాగే ఉద్యోగ ఉపాధ్యాయ నిష్పత్తిని సరిచేయాలని అన్నారు. అనంతరం జాటోత్ హెమ్లు తండా ప్రాథమిక పాఠశాలలో నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయురాలు కే సంధ్య కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జన్ను రాజమౌళి లతో పాటు తల్లితండ్రులు విద్యార్థులు సన్మానం చేసి స్వాగతం పలికారు ఈ నియామకం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ శ్రీలత,ఆయా వీరమ్మ, సేవ్యా పాల్గొన్నారు.



అక్టోబర్ 20న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

భారతదేశంలో 14 రాష్ట్రాల్లో బలమైన నిర్మాణం కలిగి కార్మిక వర్గం హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) కార్మిక సంఘం లో ఐ ఎఫ్ టి యు కార్మిక సంఘం ను విలీనం చేసే అక్టోబర్ 20 ఛలో హైదరాబాదులో జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం అన్నారు. గురువారం గూడూరులో సంబంధించిన పోస్టర్,కరపత్రాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక హక్కులపై ప్లాన్ ప్రకారం దాడి చేస్తుందని అందులో భాగంగా 46 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. మోడీ తీసుకొస్తున్న దేశద్రోహకర చట్టాలను తిప్పికొట్టేందుకు అక్టోబర్ 20న హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే విలీన సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, జిపి వర్క్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈరల్లి మల్లేశం, కొమురుమళ్ళు, రాజు, శ్రీను, రంజిత్, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ : అక్టోబర్ 20న ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపెల్లి రవి, బిల్లకంటి సూర్యం అన్నారు. మండల కేంద్రంలో సంబంధిత పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న ఐఎఫ్టియు అక్టోబర్ 20వ తారీకున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) లో విలీనం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు, ఈరెల్లి మల్లేష్, కంగాల పాపన్న, జన్ను అనిల్, రాజు,సాంబయ్య జంపయ్య, అచ్చయ్య సాంబయ్య,సారయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ కృష్ణయ్య'కు కృతజ్ఞతలు : సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు ఆర్ క ష?య్యకు భూపాలపల్లి జిల్లా బిసి సంఘం ఇంచార్జ్ విజయ గిరి సమ్మయ్య గురువారం హైదరాబాద్ లో ప్రత్యేక క తజ్ఞతలు తెలిపినట్లుగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు హైదరాబాద్ విద్యా భవన్ కలిసి బీసీల హక్కుల సాధనకై బీసీల రాజ్యాధికారం కొరకు బీసీల రాజకీయ రిజర్వేషన్ కొరకు బీసీల గురించి నిరంతరం 50 సంవత్సరాలు పోరాడుతున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వాలు మండల బీసీ కమిషన్ సిఫార్సులు అమలు చేయలేదని,ఇన్ని సంవత్సరాలు ఉద్యమం చేస్తున్న ఇప్పటివరకు తెలంగాణ బీసీలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీసీలకు మద్దతుగా క ష?య్య మూడు సంవత్సరాలు రాజ్యసభ పదవి ఉన్నా కూడా రాజీనామా చేశారన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి దసరా పండుగ కానుకగా బీసీ కులగణనకు జీవో 18 అమలు చేయడం జరిగిందన్నారు. ఈనెల 24 తేదీన కుటుంబ సమగ్ర సర్వే బిసి కులగనన ప్రారంభం చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు, బీసీ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ కు,కాంగ్రెస్ పార్టీ పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్కుమార్ గౌడ్ లకు ప్రత్యేక క తజ్ఞతలు తెలిపారు.

కన్నులపండువగా కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని మర్రిగూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి,భూదేవి, శ్రీదేవి దంపతులకు గురువారం మేళ తాళాలు, డప్పు కోలాటాల నడుమ వేదమంత్రాలు చదువుతూ స్వామి వారి దంపతులకు కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా గోవింద నామ స్మరణతో మారుమొగింది.ఈ కార్యక్రమం లో ఆలయ అధికారి సమత, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు,సభ్యులు, భక్తులు, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా గోపరాజు సాంబలక్ష్మి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలిగా గోపరాజు సాంబలక్ష్మి నియామకమయ్యారు . గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సాంబ లక మాట్లాడుతూ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో హక్కుల కోసం పోరాడతానని హామీ ఇచ్చారు.తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి క తజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ - ఇనుగుర్తి

మండల కేంద్రానికి చెందిన కొమ్మనబోయిన ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి, ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులో ఐలయ్య పిల్లలకు చదువుకు తోడుంటానని హాధర్య పడొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాడుదుల రాజన్న, గుండెబోయిన కుమారస్వామి, నర్సింగ యాకన్న, చిన్నాల వెంకన్న, గుండబోయిన అశోక్, బారిరాజు, కొమ్మనబోయిన మహేందర్, జక్కుల రవి, పచ్చిపాల ఉమేష్, సాయిలు, కొమురయ్య సంతోష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాయాల నిర్మాణాలు ప్రారంభించాలి

సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో ఎంఆర్ఓ మరియు ఎంపీడీవో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి ఏడు నెలలు అవుతున్న ఇప్పటివరకు నిర్మాణ పనులను ప్రారంభించలేదు. తక్షణమే నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తా ఉన్నాం శాశ్వత బిల్డింగ్ సౌకర్యం లేక అధికారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుపుతున్నాం తక్షణమే టెండర్ ను పిలిచి పనులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ఇన్చార్జి రామ్ రామ్ చందర్ మాదిగ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణి కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు మృతి

నవతెలంగాణ- టేకుమట్ల

టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన అక్కల మాధవ్ గారు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఈరోజు అనారోగ్యంతో మ తి చెందారు దశాబ్ది కాలం పాటు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగ హక్కులకై పోరాటం చేసినటువంటి వ్యక్తి మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ ఒక ఉద్యమకారున్ని కోల్పోయిందని ఆయన చేసినటువంటి సేవలు ఉద్యమంలో తీరని లోటు అని ఎమ్మార్పీఎస్ జిల్లా మరియు మండల నాయకులు తన స్వగ్రామానికి చేరుకొని శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన స్థానం ఎవరూ భర్తీ చేయలేరని ఉద్యమంలో ఆయనది కీలకపాత్ర అని ఇవే మా ఉద్యమాలు వందనాలు అని తెలియజేస్తూ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

నవతెలంగాణ-గార్ల

బీఆర్ఎస్ మండల నాయకులు గాజుల గణేష్ తండ్రి, గాజుల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం దశదినకర్మలకు హాజరై రాజ య్య చిత్ర పటానికి పూల మాల లతో ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఏవో కె. రామారావు, బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖులు బి మురళి, బి.రవి, ప్రశాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.